




https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY








సంపుటి 10 | సంచిక 110 | కర్నూలు | గురువారం 15 మే 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


## టెక్నాలజీని అందరూ ఫాలో కావాల్సిందే.. సీఎం చంద్రబాబు






విజయవాడ, మే 14:(శ్రీచక్ర) టెక్నాలజీని అందరూ ఫాలో కావాల్సిందేనని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. విజయవాడలో జరుగుతున్న పశు సంవర్ధక శాఖ టెక్ ఏఐ 2.0ను ఇవాళ సీఎం చంద్రబాబు ప్రారంభించి ప్రసంగించారు. గతంలో ఎంట్రప్రెన్యూర్ లను ప్రోత్సహించుకోవడానికి జి ఎఫ్ ఎస్ టి లాంటి సంస్థను తెచ్చామని గుర్తు చేశారు. లైవ్ స్టాక్ పై 42 లక్షలు మంది ఆధారపడ్డారని చెప్పిన చంద్రబాబు, 13.5 శాతం ఉ ూు కాంట్రిబ్యూషన్ శ్రీతిలవ స్టాక్ ద్వారా వస్తోందని వివరించారు.'నేను నిత్య విద్యార్థిని. అనునిత్యం కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఉంటాను." అని సీఎం చంద్రబాబు అన్నారు. రైతులకు ఉపయోగపడేలా అప్లికేషన్స్ తయారు చేస్తున్న స్టార్టప్‌లను ప్రోత్సహిస్తూ, అప్పటికప్పుడు నిర్ణయం తీసుకున్న సీఎం.. రైతులకు ఉపయోగపడేలా వాట్సాప్‌లోనే అన్ని సేవలు అందించేలా అప్లికేషన్ తయారు చేయాలని సూచించారు. ఏపీలో 1000 కిలోమీటర్లకు పైగా ఉన్న సముద్ర తీరాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకొని మారిటైం ప్రాజెక్టులు నెలకొల్పుతామని సీఎం చంద్రబాబు తెలిపారు. దుగరాజపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మతుల క్లస్టర్, గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్‌తో కలిపి అభివృద్ధి చేసేందుకు విభజన హామీలో భాగంగా కేంద్రం అంగీకరించిందని, అందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.మిల్క్ డైరీల నుండి ఫార్మర్స్‌కు రెగ్యులర్‌గా ఆదాయం వస్తోందని.., తెలుగుదేశం అధికారంలో ఉన్న ప్రతిసారీ రైతు ఆదాయం డబుల్ అవుతుందని చంద్రబాబు చెప్పారు. డైరీ పరిశ్రమలో కూడా పురోగతి వుంటోందని, లక్ష 69 వేల కోట్లు లైవ్ స్టాక్‌లో ఊాఆఖ కాంట్రిబ్యూషన్ ఉందని తెలిపారు. "దీని తరువాత హార్టీకల్చర్లో అత్యధిక ఆదాయం వస్తోంది. దేశంలో వ్యవసాయ రంగంలో ఫాస్ట్ గ్రోయింగ్ ఏపీనే. ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా ఎప్పటి నుండో చెపుతారు. తెలంగాణకు 67 శాతం సర్వీస్ సెక్టార్, వ్యవసాయం 14 శాతం ఉంది. ఏపీలో అగ్రికల్చర్ ఎక్కువ.. సర్వీస్ సెక్టార్ తక్కువ. సర్వీస్ సెక్టార్ ఆదాయం రాష్ట్రంలో తగ్గిపోయింది. రాష్ట్రంలో ఫుడ్ హ్యాబిట్స్ మారిపోతున్నాయి. నేను ఉదయం బ్రేక్ఫాస్ట్‌గా అమ్లెట్ మాత్రమే తింటాను. మిల్లెట్‌లు, ఫ్రూట్‌లకు ప్రాధాన్యం పెరుగుతుంది. దేశంలో మైక్రో ఇరిగేషన్ ఎక్కువగా ఉన్న రాష్ట్రం ఏపీ" అని చంద్రబాబు చెప్పారు.ఇంకా తన ప్రసంగంలో సీఎం చంద్రబాబు ఏం చెప్పారంటే.."ప్రస్తుతం పెరిగిన టెక్నాలజీతో మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది. వచ్చే 3 నుండి 4 నెలల్లో 100 శాతం వాట్సప్ గవర్నెన్స్ కల్పిస్తాం. రాబోయే రోజుల్లో ఉఈూ లాంటి సంస్థలు మరిన్ని ఏర్పాటు చేయాలి. వ్యవసాయ కూలీలు, రైతు కుటుంబంలో పిల్లలు ఎ చేయాలని గతంలో పిలుపు నిచ్చాం. ఇప్పుడు కొత్త నినాదంతో ముందుకు వస్తున్నాం..అదే.. ప్రతి ఇంటికి.. ఒక సంస్థకు యజమాని (ఎంట్రప్రెన్యువర్) తయారు కావాలి. గోదార్‌కు పైలెట్ ప్రాజెక్ట్ గా చిత్తూరు జిల్లా. ఎ కంపెనీల్లో సాఫ్ట్ వేర్ ఎంప్లాయ్‌గా పని చేసే వాళ్లు ఇప్పుడు వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నారు.

## చైనాకు భారత్ షాక్..

### ఇది మామూలు దెబ్బ కాదు



న్యూఢిల్లీ:(శ్రీచక్ర) చైనాకు గట్టిగా బుద్ధి చెప్పింది భారత్. ఆపరేషన్ సిందూర్ మీద తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్న డ్రాగన్ కంట్రీకి సంబంధించిన న్యూస్ ఏజెన్సీలను ట్విట్టర్‌లో బ్లాక్ చేసింది. చైనాలోని అధికార కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన గ్లోబల్ టైమ్స్ అనే ఆంగ్ల పత్రికతో పాటు ఆ దేశ అధికార న్యూస్ ఏజెన్సీ జిన్‌హువా ఎక్స్ అకౌంట్లను బ్లాక్ చేసింది మోదీ సర్కారు. ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించడం, ధృవీకరించకుండానే సమాచారాన్ని వ్యాప్తి చేయడం విషయంలో చైనాపై ఇప్పటికే అక్కడి భారత ఎంబసీ మండిపడింది. ఆపరేషన్ సిందూర్ మీద కొన్ని పాకిస్థాన్ అనుకూల వర్గాలు నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారం చేస్తున్నాయని పేర్కొంది. అలాంటి సమాచారాన్ని వెరిఫై చేయకుండా వ్యాప్తి చేయడం సరికాదని, ఇది బాధ్యతాయుతమైన పాత్రికేయం అనిపించుకోదంటూ చైనీస్ మీడియాను దుయ్యబట్టింది.ఆపరేషన్ సిందూర్‌పై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయొద్దంటూ చైనాలోని భారత ఎంబసీ కోరినా ఏ మార్పు రాలేదు. డ్రాగన్ కంట్రీకి చెందిన న్యూస్ ఏజెన్సీలు ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేయడంతో మోదీ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. చైనాకు చెందిన గ్లోబల్ టైమ్స్‌తో పాటు జిన్‌హువా న్యూస్ ఏజెన్సీని ట్విట్టర్‌లో బ్లాక్ చేసేసింది.అరుణాచల్ ప్రదేశ్ విషయంలో రెచ్చగొడుతున్న చైనాకు భారత్ గట్టిగా బుద్ధి చెప్పిం దనే అభిప్రాయా లు వ్యక్తమవుతున్నాయి. పాకిస్థాన్‌కు ఆయుధాలు సరఫరా చేస్తూ ఇండియా పైకి ఉసిగొల్పుతున్న డ్రాగన్ కంట్రీ.. అరుణాచల్ అంశంలోనూ మనల్ని ఇబ్బంది పెడుతోంది. ఆ దేశంతో ఢీ అంటే ఢీ అనడమే కరెక్ట్ అని సోషల్ మీడియాలో కామెంట్స్ వస్తున్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌లోని కొన్ని ప్రాం తాల పేర్లను మార్చింది చైనా. అస లే పాకిస్థాన్ చేసిన అతితో సీరియస్‌గా ఉన్న ఇండియాను పేర్ల మార్పుతో రెచ్చగొట్టింది డ్రాగన్. దీనిపై మోదీ సర్కారు ఆగ్రహంవ్యక్తం చేసింది. చైనా వ్యర్థ, విఫలయత్నా లను గమనిస్తు న్నామని పేర్కొంది. అరుణా చల్ ఎప్ప టికీ తమ భూభాగమేనని కేంద్ర ప్రభుత్వం తేల్చిచెప్పింది. పేర్లు మార్చి నంత మాత్రాన వాస్తవాలు మార వంటూ డ్రాగన్‌కు ఇచ్చిపడేసింది.

## రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల భేటీ



న్యూఢిలీ(శ్రీచక్ర్ల): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాధివతులు బుధవారం నాడు భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలను రాష్ట్రపతికి వీరు వివరించారు.రాష్ట్రపతి భవన్‌లో ఆర్మీ ఉన్నతాధికారులు తనను కలిసిన ఫోటోను రాష్ట్రపతి ముర్ము షేర్ చేశారు. సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నావల్ స్టాఫ్ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి తనను కలుసుకున్నారని ఈ పోస్ట్‌లో రాష్ట్రపతి తెలిపారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను తెలియజేశారని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా త్రివిధ దళాలు పోరాడిన తీరును రాష్ట్రపతి ఈ సందర్భంగా అభినందించారు.పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, ు నేలమట్టం కావడంతోపాటు 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఇందుకు బదులుగా భారత మిలటరీ, సివిలియన్ ఏరియాల్లో పాక్ దాడులకు దిగడంతో భారత్ సమర్థవంతంగా వాటిని తిప్పికొట్టింది. 11 పాకిస్థాన్ ఎయిర్‌బేస్‌లపై కీలక దాడులు జరిపింది. దీంతో కాళ్లబేరానికొచ్చిన పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదన చేయడంతో అందుకు భారత్ అంగీకరించింది.ఉగ్రవాదంపై ఆపరేషన్ సిందూర్ కొత్త నిర్వచనం ఇచ్చిందని, టెర్రరిజం మూలాలు ఎక్కడున్నా భీకరంగా దాడులు చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. పాక్ న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌కు లొంగే ప్రసక్తే లేదని, ఉగ్రశిబిరాలను సమూలంగా నాశనం చేస్తామన్నారు. టెర్రరిజం, టెర్రరిజం వెనక ఉన్న ప్రధాన సూత్రధారులను వేర్వేరుగా చూడమన్నారు.

## జగన్‌కు బిగ్ షాక్..

### చంద్రబాబు సర్కార్ ఆదేశాలు



అమరావతి, మే 14:(శ్రీచక్ర) మాచర్ల మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్‌కు కూటమి ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పదవి నుంచి తురకా కిషోర్‌ను తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్వర్వులు జారీ చేసింది. ఏపీ మున్సిపల్ యాక్ట్‌లోని సెక్షన్ 16(1)(కె )ను ఉల్లంఘించినందుకు అతడిని ఈ పదవి నుంచి తొలగించినట్లు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. గత 15 మున్సిపల్ కౌన్సిల్ మీటింగులకు ఆయన హజరు కాలేదని తేలడంతో ఈ పదవి నుంచి అతడిని తొలగించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. ప్రస్తుతం తురకా కిషోర్ పోలీసుల అదుపులో ఉన్నట్టు జారీ చేసిన ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.మరోవైపు ఛైర్మన్ అధికారాలను దుర్వినియోగం చేసిన కేసులో చర్యలు ఎందుకు తీసుకోకూడదంటూ ఇప్పటికే తురకా కిషోర్‌కు ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసులపై అతడి నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో తురకా కిషోర్‌ను మాచర్ల ఛైర్మన్ పదవి నుండి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2019 అసెంబ్లీ ఎన్నికల అనంతరం పల్నాడులోని మాచర్లలో టీడీపీ సీనియర్ నేతలు బోండా ఉమా, బుద్దా వెంకన్న పర్యటించారు. ఈ సందర్భంగా వారి పర్యటిస్తున్న కారుపై తురకా కిషోర్ దుడ్డు కర్రతో దాడి చేశాడు. ఈ కేసులోనూ అతడు నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే.అలాగే వైసీపీ నేత, కడప మేయర్ కే సురేష్ బాబుపై పలు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆ పదవి నుంచి ఆయన్ని తొలగిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపల్ చట్టాన్ని ఉల్లంఘించిన అంశంలో సురేష్ బాబుపై అనర్హత వేటు వేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కుటుంబ సభ్యులకు కాంట్రాక్టు పనులు అప్పగించిన అంశంలో మేయర్ సురేష్ బాబుపై ప్రభుత్వానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి.ఈ నేపథ్యంలో మంగళవారం మేయర్ సురేష్ బాబును మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేశ్ కుమార్ అమరావతిలో విచారించారు. అయితే తనకు రెండు వారాల గడువు కావాలని మేయర్ కోరారు.

## సిట్ విచారణకు ధనుంజయ్, కృష్ణ మోహన్

విజయవాడ, మే 14(శ్రీచక్ర) : ఏపీ మద్యం కుంభకోణం కేసులో సిట్ అధికారుల విచారణ కొనసాగుతోంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి సిట్ విచారణకు హాజరయ్యారు. కొంతకాలంగా అజ్ఞాతంలో ఉన్న వీరిద్దరు సిట్ అధికారుల ముందు హాజరయ్యారు. వారిని సిట్ అధికారులు విచారిస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వీరిద్దరూ కీలకంగా వ్యవహరించారు. మొత్తం సీఎంవో, జగన్ మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో వీరి ఆదేశాలు లేకుండా చివరకు ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా లోపలికి వెళ్లలేని పరిస్థితి. వీరు ఆదేశిస్తేనే నియోజకవర్గాల్లో పనులు చేయాల్సిను దుస్థితి ఏర్పడిందని ఎంతో మంది ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేసిన పరిస్థితులు ఉన్నాయి.ఈ క్రమంలో మద్యం స్కాంలో కీలకంగా వ్యవహరించిన పాత్రధారి, సూత్రధారి కసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని అరెస్ట్ చేసిన తర్వాత సిట్ అధికారులు దర్యాప్తును మరింత వేగవంతం చేశారు. ప్రధానంగా ఈ కేసులో ఇప్పటికే సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణుక్య, దిలీప్ మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే నిన్న ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన గోవిందప్ప బాలాజీని అరెస్ట్ చేసి విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు. ఈ పరిణామాల నేపథ్యంలో అనూహ్యంగా కోర్టులో ఓ పక్క గోవిందప్ప బాలాజీ విచారణ జరుగుతున్న సమయంలో ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి విజయవాడలోని సిట్ కార్యాలయానికి చేరుకున్నారు.



## ఏపీలో మెట్రో రైల్ ప్రాజెక్ట్‌లో కీలక ముందడుగు



ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాలు ఊపందుకుంటున్న సంగతి తెలిసిందే. ఆ నగరం పూర్తి అయితే కచ్చితంగా దాని ప్రభావం ఏపీలోని రెండు కీలక నగరాలైన విజయవాడ, విశాఖలోపై పడనుంది. ట్రాఫిక్ రద్దీ మరింత పెరిగిపోనుంది. అందుకే ముందు జాగ్రత్తగా ఆ రెండు జిల్లాలో మెట్రో ప్రతిపాదన తీసుకొచ్చింది కూటమి ప్రభుత్వం. ఇప్పటికే దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా ఓకే చెప్పింది. ఇందులో భాగంగానే మెట్రో నడిచే ప్రాంతాల్లో భూసేకరణకు చర్యలు తీసుకుంది. అంతేకాకుండా, ఈ రెండు ప్రాజెక్టుల డీపీఆర్ లు సిద్ధం చేయడంతో పాటు టెండర్ల ప్రక్రియ కూడా రెడీ అయింది.ఈ నేపథ్యంలోనే మెట్రో రైల్ ప్రాజెక్ట్‌లో కీలక ముందడుగుపడింది. ంఎఎః బ్యాంకు ప్రతినిధులతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్టారెడ్డి సమావేశం అయ్యారు. తక్కువ వడ్డీకి రుణం ఇచ్చే బ్యాంకులతో సంప్రదింపులు జరిపారు. రుణాలు ఇచ్చేందుకు పలు విదేశీ బ్యాంకులు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఐఈచి, ంఈఆ, ంఆః, ఔఆః, ంఎఎః, జైకా, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు విశాఖ మెట్రోకు రూ.6,100 కోట్లు రుణం సమీకరించాలని, అలాగే విజయవాడ మెట్రోకు రూ.5,900 కోట్లు రుణం సమీకరించాలని నిర్ణయించారు.

# సంపాదకీయం

## ట్రంప్ మధ్యవర్తిత్వం క్రెడిట్

భారతదేశం, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఘనతను అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ తీసుకుంటున్నారు.అమెరికాతో వాణిజ్యం కారణంగానే ఇరుదేశాలు కాల్పుల విరమణ చేశాయని ఆయన ఇప్పుడు కొత్త వాదన చేస్తున్నారు.అయితే ,పాకిస్తాన్‌తో సంఘర్షణ సమయంలో అమెరికాతో జరిపిన చర్చలలో వాణిజ్యం గురించిన ప్రస్తావన రాలేదు.కాల్పుల విరమణకు సంబంధించి ఇండియా ఇప్పటివరకు ఇచ్చిన సమాచారంలో ఎక్కడా అమెరికా పేరు చెప్పలేదు.ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దాడిలో 26 మంది పౌరులు మరణించిన తరువాత భారతదేశం, పాకిస్తాన్ మధ్య సంబంధాలు క్షీణించాయి.ఈ దాడుల తర్వాత, భారతదేశం పాకిస్తాన్‌తో అన్నిరకాల వాణిజ్యాన్ని నిషేధించింది.అయితే భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణను ఆదివారం సాయంత్రం సోషల్ మీడియాలో తొలుత ప్రకటించింది అమెరికా అధ్యక్షుడే. దీనితో పాటు, మరుసటి రోజు సోమవారం, రెండు దేశాల సరిహద్దుల్లో శాంతిని నెలకొనడాన్ని ఆయన ప్రశంసించారు.డోనల్డ్ ట్రంప్ ప్రతిరోజూ కొత్త వాదనలు చేస్తున్నారు. సోమవారం వైట్ హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో.. కాల్పుల విరమణ కోసం భారత్, పాకిస్తాన్‌లపై ఒత్తిడి తెచ్చానని, ఇది జరగకపోతే, రెండు దేశాలతో వాణిజ్యాన్ని ముగిస్తానని పేర్కొన్నట్లుగా ట్రంప్ తెలిపారు.వాణిజ్యం కారణంగా ఈ ఘర్షణను ముగించడానికి భారతదేశం, పాకిస్తాన్ అంగీకరించాయని ఆయన పేర్కొన్నారు.చాలా ప్రమాదకరమైన అణ్వాయుధాలు కలిగిన రెండు దేశాల మధ్యన పూర్తి కాల్పుల విరమణ తీసుకురావడానికి నా పరిపాలన సహాయపడింది” అని డోనల్డ్ ట్రంప్ అన్నారు. “మేం వారికి ఎంతో సాయం చేశాం. వాణిజ్యంలోనూ సాయపడ్డాం.”మీతో చాలా వ్యాపారం చేయబోతున్నామని చెప్పాను. దీన్ని వెంటనే ఆపండి, మీరు దీన్ని ఆపేస్తే వ్యాపారం జరుగుతుంది. మీరు దీన్ని ఆపకపోతే మేం మీతో ఎలాంటి వ్యాపారం చేయబోం” అని చెప్పానని ట్రంప్ తెలిపారు.వారు ఇది అనేక కారణాల వల్ల చేసి ఉండొచ్చు, కానీ వాణిజ్యమే అతి పెద్ద కారణం” అని ఆయన చెప్పారు.పాకిస్తాన్,భారత్‌లతో మేం చాలా వ్యాపారం చేయబోతున్నాం. ప్రస్తుతం భారతదేశంతో చర్చలు జరుపుతున్నాం. త్వరలో పాకిస్తాన్‌తోనూ చర్చలు జరుపుతాం. మేం అణు యుద్ధాన్ని నివారించామనుకుంటున్నాను.” అని డోనల్డ్ ట్రంప్ తెలిపారు.రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత, డోనల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత చైనా, భారతదేశం సహా అనేక దేశాలపై సుంకాలను విధించారు. ఆ తరువాత ఈ సుంకాలను అమలు చేయడానికి గడువు పొడిగించారు.కాల్పుల విరమణను అంగీకరించడంలో వాణిజ్యం ప్రముఖపాత్ర పోషించిందన్న ట్రంప్ వాదనపై భారత్ ఇంకా అధికారికంగా స్పందించలేదు.పాకిస్తాన్‌తో ఘర్షణ సమయంలో అమెరికా ప్రతినిధులతో భారతదేశం జరిపిన చర్చలన్నింటిలో ఎక్కడా వాణిజ్యం లేదా వ్యాపారం గురించి ప్రస్తావించలేదని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.మే 6-7 తేదీల మధ్యరాత్రి పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌పై భారతదేశం దాడి చేసిన తర్వాత అమెరికాతో వివిధ స్థాయిలలో చర్చలు జరిగాయని” విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.మే 8న, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భారత విదేశీ వ్యవహారాల శాఖా మంత్రి ఎస్.జైశంకర్‌తో మాట్లాడారు.మే 9న, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మాట్లాడారు.మే 10 ఆదివారం , అమెరికా విదేశాంగ మంత్రి రూబియో మొదట పాకిస్తాన్ ఆర్మీ చీఫ్‌తో, తరువాత భారత జాతీయ భద్రతా సలహాదారుతో మాట్లాడారు.ఈ చర్చలన్నింటిలోనూ వాణిజ్యానికి సంబంధించి ఎటువంటి చర్చ జరగలేదని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.ఈ సంభాషణ తర్వాతే అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో పోస్ట్ ద్వారా రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ గురించి తెలియజేశారు.సోమవారం రాత్రి 8 గంటలకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ప్రసంగంలో, పాకిస్తాన్ సైనిక, ‘ఉగ్రవాద స్థావరాలపై’ చర్య తీసుకోవడాన్ని వాయిదా వేశామని ప్రధాని మోదీ అన్నారు. ఉగ్రవాదం కొనసాగుతున్నంత కాలం పాకిస్తాన్‌తో చర్చలు జరపలేమని, పాకిస్తాన్‌తో వాణిజ్యం చేయలేమని ప్రధాని మోదీ ఈ సందర్భంగా స్పష్టం చేశారుఅమెరికా అధ్యక్షుడైన తర్వాత, డోనల్డ్ ట్రంప్ ఇతర దేశాలపై పరస్పర సుంకాలను నిరంతరం ప్రకటించారు. ట్రంప్ సుంకాల యుద్ధంలో ఓ కీలక క్షణం సోమవారం ఆయన చైనాతో వాణిజ్య ఒప్పందాన్ని ప్రకటించడం ద్వారా వచ్చింది.అమెరికా కూడా భారతదేశంతో చర్చలు జరుపుతోంది, దీనిని డోనల్డ్ ట్రంప్ కూడా ప్రస్తావించారు. భారతదేశంపై 26 శాతంసుంకం విధిస్తామని ట్రంప్ ప్రకటించారు.భారతదేశందీనికి ప్రతిగా ఎటువంటి సుంకం విధించలేదు. బదులుగా విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడుతూ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన అంశంపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియోతో చర్చించామని చెప్పారు.భారతదేశం అమెరికాకు మందులు, ఆటో కాంపోనెంట్స్, దుస్తులు వంటివి ఎగుమతి చేస్తుంది.ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తులు, సైనిక పరికరాలు, వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేస్తుంది.భారతదేశానికి అమెరికా ఐదవ అతిపెద్ద ముడి చమురు, ఎల్ఎన్‌జీ (లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్) సరఫరాదారు. 2030 నాటికి దేశంలో సహజ వాయువు వినియోగ వాటాను 6.3 శాతం నుంచి 15 శాతానికి పెంచాలని భారత ప్రభుత్వం కోరుకుంటోంది.అమెరికా భారతదేశానికి చేసే ఎగుమతులకంటే.. భారతదేశం నుంచి చేసుకునే దిగుమతులు ఎక్కువ.2023 సంవత్సరంలో రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 190.08 బిలియన్ అమెరికన్ డాలర్లుగా ఉంది. ఇందులో సేవారంగం వాటా 66.19 బిలియన్ డాలర్లు.ఇందులో భారత్ 83.77 బిలియన్ డాలర్ల వస్తువులను ఎగుమతి చేయగా, 40.12 బిలియన్ డాలర్ల వస్తువులను దిగుమతి చేసుకుంది. అంటే అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య దిగుమతి లోటు 43.65 బిలియన్ డాలర్లు.

# పీవీని సొంతం చేసుకొనే పనిలో కమలం...

హైదరాబాద్, మే 14, )దేశ రాజధానిలో మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటుకు అనుమతులు వచ్చాయి.దిల్లీలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలలకే పీవీ విగ్రహం ఏర్పాటుకు లైన్ క్లియర్ కావడం చర్చనీయాంశంగా మారింది.జూన్ 28న పీవీ జయంతి. ఈలోగా తెలంగాణ భవన్ వద్ద పీవీ విగ్రహం ఏర్పాటుకు దిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ అనుమతి ఇచ్చింది.అయితే, విగ్రహ ఏర్పాటుపై ఇప్పటివరకు తమకు ఎలాంటి సమాచారం లేదని తెలంగాణ ప్రభుత్వం చెబుతోంది.మార్చి 27వ తేదీన దిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ సమావేశం జరిగింది.ఇందులో ‘అదనపు వివరాలు’ కింద న్యూదిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్డీఎంసీ) పంపించిన ఆన్‌లైన్ దరఖాస్తుపై కమిషన్ చర్చించినట్లుగా మినిట్స్ లో ఉంది.ఇందులో పీవీ నరసింహారావు విగ్రహం తెలంగాణ భవన్ వద్ద ఏర్పాటు చేసేందుకు అనుమతించింది కమిషన్.చుట్టూ ఉన్న పచ్చదనం, ఫుట్‌పాత్‌లకు ఇబ్బంది లేకుండా చూడాలని స్పష్టం చేసింది.”రాత్రిళ్లు కూడా విగ్రహం స్పష్టంగా కనిపించేలా లైటింగ్ ఉండాలి. కాంతి కాలుష్యం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి” అని సమావేశం మినిట్స్ లో పేర్కొంది.దిల్లీలో పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటు చేస్తామంటూ పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు 2024 ఏప్రిల్ 24న న్యూదిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కు దరఖాస్తు చేసుకుంది.”ఏపీ భవన్ లేదా తెలంగాణ భవన్ వద్ద కాంస్య విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలి” అని కోరింది.ఇప్పటికే దిల్లీలోని ఏపీ భవన్ వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం ఉంది. ఇది ఏపీ భవన్ (కాంపౌండ్ వాల్) బయట ఫుట్‌పాత్ పక్కన ఉంది. టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా పని చేశారు.ప్రకాశం పంతులు విగ్రహాన్ని

### గతేడాది భారత రత్న.. ఈ ఏడాది విగ్రహం...

1992 నవంబరు 8న అప్పుడు ప్రధానిగా ఉన్న పీవీ నరసింహారావు ఆవిష్కరించారు.పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటుకు దిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ అనుమతించగా, కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావాల్సి ఉంటుందని తెలంగాణ ప్రభుత్వ అధికారి ఒకరు బీబీసీతో చెప్పారు”పీవీ విగ్రహం ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన న్యూదిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌ది కాదు. దీనిపై పాలకమండలి నిర్ణయం తీసుకోవాల్సి ఉంది” అని కార్పొరేషన్ చైర్ పర్సన్ కేశవ్ చంద్ర చెప్పినట్లుగా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రాసింది.”పీవీ విగ్రహం ఏర్పాటుపై తెలంగాణ ప్రభుత్వానికి ఇంకా ఎలాంటి అధికారిక సమాచారం లేదు’’ అని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి చెప్పారు.ఒకవేళ ప్రకాశం పంతులు విగ్రహం వద్ద పెట్టుకుంటే, అది ఏపీ లేదా తెలంగాణ భవన్ పరిధిలోకి రాదని చెప్పారాయన.దిల్లీ ఆర్ట్ కమిషన్ పీవీ విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడంతో, తెలంగాణ ప్రభుత్వం తరఫున విగ్రహం పెడతామంటే స్వాగతిస్తామని పీవీ నరసింహారావు మనవడు ఎన్వీ సుభాష్ చెప్పారు.దిల్లీలో పీవీ విగ్రహం ఏర్పాటుకు 2005 నుంచి ప్రతిపాదిస్తూ వచ్చినట్లు ఎన్వీ సుభాష్ చెప్పారు.’యూపీఏ ప్రభుత్వంలో అనుమతులు రాలేదు. పీవీకి భారతరత్న ఇచ్చాక మా కుటుంబం ప్రధాని నరేంద్ర మోదీతో సమావేశమైంది. ఆ సందర్భంలో కూడా పీవీ విగ్రహం ఏర్పాటు అంశం చర్చకు వచ్చింది” అని బీబీసీతో చెప్పారు ఎన్వీ సుభాష్.మొదటి నుంచి గాంధీ కుటుంబానికి విధేయుడిగా పీవీకి గుర్తింపు ఉంది. 2004డిసెంబరులో గార్డియన్ పత్రిక దీనికి ఒక ఉదాహరణను తన కథనంలో పేర్కొంది.”1984లో ఇందిరా గాంధీ హత్య జరిగినప్పుడు ఆయన కేంద్ర హోం శాఖ మంత్రిగా ఉన్నారు. సాంకేతికంగా చూస్తే భద్రత వైఫల్యానికి బాధ్యులయ్యేవారు. కానీ, తర్వాత ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ.. ఆయన్ను రక్షణ మంత్రిగా కేబినెట్ లోకి తీసుకున్నారు” అని గార్డియన్ పత్రిక కథనంలో పేర్కొంది.పీవీ మరణించినప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని యూపీఏ సంకీర్ణ కూటమి కేంద్రంలో అధికారంలో ఉంది.నాటి సమైక్య ఆంధ్రప్రదేశ్‌లోనూ కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది.ప్రధానిగా పని చేసిన పీవీకి దిల్లీలో అంత్యక్రియలు నిర్వహించకుండా హైదరాబాద్ తరలించడం, భౌతిక కాయాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోకి అనుమతించకపోవడం, దిల్లీలో స్మారకం ఏర్పాటుచేయకపోవడంపైన అప్పట్లో విమర్శలు వచ్చాయి. సోనియాతో పీవీ నరసింహారావుతో సరైన సంబంధాలు ఉండేవి కావని, ఒకరి పట్ల మరొకరు అనుమానంతోనే ఉండేవారని కాంగ్రెస్ సీనియర్ నేత మార్గరెట్ అల్వా స్వీయ చరిత్రలో ప్రస్తావించారు. పీవీ ప్రభుత్వంలో ఆమె సిబ్బంది వ్యవహారాల మంత్రిగా పనిచేశారు.’కరేజ్ అండ్ కమిట్‌మెంట్’ పేరుతో ఆమె రాసుకున్న ఆత్మకథలో సోనియా, పీవీలకు సంబంధించిన ఆసక్తికర అంశాలను వెల్లడించారు.“1992లో బోఫోర్స్ కేసులో పోలీసు ఫిర్యాదును కొట్టివేస్తూ దిల్లీ హైకోర్టు తీర్పునిచ్చింది. ఆ ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాలు చేయాలని పీవీ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంపై సోనియాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. బాబ్రీ మసీదు ఘటన తర్వాత ఇద్దరి మధ్య ప్రచ్ఛన్న యుద్ధం మొదలైంది” అని ఆ పుస్తకంలో మార్గరెట్ అల్వా పేర్కొన్నారు.2024 ఫిబ్రవరిలో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం పీవీ నరసింహారావుకు భారతరత్న ప్రకటించింది. పీవీ శత జయంతి ఉత్సవాలను తెలంగాణలోని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వహించింది .నెక్లెస్ రోడ్డులో పీవీ విగ్రహం ఏర్పాటు చేయడంతోపాటు నెక్లెస్ రోడ్డు పేరును ‘పీవీ నరసింహారావు మార్గ్’ అని పేరు మార్చింది.ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉంది. గాంధీల కుటుంబంతో పీవీకి సత్సంబంధాలు లేవన్న వాదనలు ఉన్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటు విషయంలో ఎలా వ్యవహరిస్తోందో చూడాల్సి ఉంది.”పీవీ తెలంగాణకు చెందిన వ్యక్తి. ఆయన విగ్రహం దిల్లీలో పెట్టాలనుకుంటే పెట్టుకో వచ్చు” అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు .అయితే, పీవీ విగ్రహం తెలంగాణ భవన్ వద్ద ఏర్పాటు చేసేందుకు దిల్లీ అర్బన్ ఆర్ట్ కమిషన్ అనుమతించినా, విగ్రహ ఏర్పాటుకు స్థలం ఎక్కడనే విషయ ంపై స్పష్టత లేదు.ఆంధ్రప్రదేశ్ భవన్ ఉన్న ప్రాంతాన్ని విభజించి.. ఏపీ, తెలంగాణకు విడిగా భవనాలు నిర్మించనున్నారు.ఇప్పటికే ఉన్న ప్రకాశం పంతులు విగ్రహం పక్కన ఏర్పాటు చేస్తారా, మరో ప్రదేశం గుర్తిస్తారా, మరొకచోటైతే అది ఏపీ భవన్ నిర్మించే వైపు వస్తుందా లేదా తెలం గాణ భవన్ వైపు ఉంటుందా.? విష యంపైనా స్పష్టత రావాల్సి ఉంది.

# భారత్, పాకిస్తాన్... వాణిజ్యం ఎవరికి లాస్

న్యూఢిల్లీ, మే 14, భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలను తానే ఆపినట్లు అమెకా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందుగా ప్రకటించారు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిందని వెల్లడించారు. రెండు రోజుల తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య అణు యుద్ధాన్ని కూడా తానే ఆపినట్లు తెలిపారు. యుద్ధం ఆపకుంటే రెండు దేశాలతో వాణిజ్యం నిలిపివేస్తామని హెచ్చరించడంతో రెండు దేశాలు యుద్ధం ఆపాయని మరో ప్రకటన చేశారు. దీంతో ఇప్పుడు దీనిపై భారత్ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అమెరికా భారత్ పాకిస్థాన్‌లతో వాణిజ్య సంబంధాలను పూర్తిగా నిలిపివేస్తే నష్టపోయేది ఎవరు, లాభ పడేది ఎవరు అన్న అంశాలపై చర్చలు జరుగుతున్నాయి.భారత్‌పై ప్రభావంభారత్?అమెరికా మధ్య 2021?22లో ద్వైపాక్షిక వాణిజ్యం 119.42 బిలియన్ డాలర్లు దాటింది, ఇందులో 76.11 బిలియన్ డాలర్లు ఎగుమతులు, 43.31 బిలియన్ డాలర్ల దిగుమతులు. అమెరికా భారత్‌కు ప్రధాన ఎగుమతి గమ్యస్థానం, మొత్తం ఎగుమతుల్లో 18% వాటా కలిగి ఉంది.వాణిజ్యం ఆగిపోతే..ఎగుమతి నష్టం: ఫార్మాస్యూటికల్స్, సాఫ్ట్‌వేర్ సేవలు, ఆభరణాలు, టెక్స్‌టైల్స్ వంటి రంగాలు భారీగా నష్టపోతాయి.సేవల రంగం: భారత్ యొక్క ఐటీ మరియు బీపీవో సేవలు అమెరికా మార్కెట్‌పై ఎక్కువగా ఆధారపడతాయి. ౧అూ, ఇన్ఫోసిస్ వంటి కంపెనీలు గణనీయమైన ఆదాయాన్ని కోల్పోవచ్చు.వ్యూహాత్మక నష్టం: అమెరికాతో రక్షణ ఒప్పందాలు మరియు సాంకేతిక భాగస్వామ్యం (ఉదా., డిఫెన్స్ టెక్నాలజీ షేరింగ్) ఆగిపోవడం వల్ల భారత్ యొక్క రక్షణ సామర్థ్యాలు దెబ్బతినవచ్చు.పరోక్ష ప్రభావం: అమెరికా తన వాణిజ్య ఒప్పందాలను రద్దు చేస్తే, భారత్ ఇతర మార్కెట్ల (యూరోపియన్ యూనియన్, ఆసియా)



వైపు మళ్లవచ్చు, కానీ ఈ పరివర్తనకు సమయం, వనరులు అవసరం.భారత్ ప్రత్యామ్నాయ మార్గాలుభారత్ యొక్క వైవిధ్యమైన ఎగుమతి మార్కెట్లు (యూరోప్, మధ్యప్రాచ్యం, ఆసియా), దేశీయ ఆర్థిక వృద్ధి ఈ నష్టాన్ని కొంతవరకు తగ్గించగలవు. అమెరికా విధించే టారిఫ్‌లను ఎదుర్కోవడానికి భారత్ ఫార్మాస్యూటికల్స్, ఆటోమొబైల్స్ వంటి రంగాలలో తక్కువ టారిఫ్‌లను ప్రతిపాదించవచ్చు.పాకిస్థాన్‌పై ప్రభావంపాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ భారత్‌తో పోలిస్తే చిన్నది, అమెరికాపై ఎక్కువగా ఆధారపడుతుంది. అమెరికా పాకిస్థాన్‌కు ప్రధాన ఎగుమతి గమ్యస్థానం, ప్రధానంగా టెక్స్‌టైల్స్, కాటన్, లెదర్ ఉత్పత్తులు. వాణిజ్యం ఆగిపోతే:ఎగుమతి నష్టం: పాకిస్థాన్ యొక్క టెక్స్‌టైల్ రంగం, దాని ఆర్థిక వ్యవస్థలో 60% వాటా కలిగి ఉంది, తీవ్రంగా దెబ్బతింటుంది.సైనిక సహాయం: అమెరికా నుండి సైనిక సహాయం (ఆయుధాలు, శిక్షణ) ఆగిపోతే, పాకిస్థాన్ యొక్క రక్షణ సామర్థ్యాలు బలహీనపడతాయి. ఇది భారత్‌తో సైనిక అసమానతను మరింత పెంచుతుంది.ఆర్థిక సంక్షోభం: పాకిస్థాన్ ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో ఉంది, అమెరికా నుంచి ఆర్థిక సహాయం లేదా వాణిజ్యం ఆగిపోతే, దాని ఆర్థిక వ్యవస్థ మరింత క్షీణిస్తుంది.చైనా ఆధారం: పాకిస్థాన్ చైనా?పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ ద్వారా చైనాపై ఆధారపడవచ్చు, కానీ ఇది దీర్ఘకాల రుణ భారాన్ని పెంచుతుంది.రాజకీయ, వ్యూహాత్మక నష్టం..అమెరికా సహాయం లేకుండా, పాకిస్థాన్ యొక్క భౌగోళిక రాజకీయ ప్రాముఖ్యత (ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులు) తగ్గవచ్చు. అమెరికా పాకిస్థాన్‌ను ‘మేజర్ నాన్?నాటో అలై‘గా గుర్తించినప్పటికీ, ఈ సంబంధం ఆగిపోతే, పాకిస్థాన్ అంతర్జాతీయంగా ఒంటరిగా మిగిలిపోవచ్చు.భారత్ నుండి ఫార్మాస్యూటికల్స్, ఐటీ సేవలు, పాకిస్థాన్ నుండి టెక్స్‌టైల్స్ వంటి దిగుమతులు ఆగిపోతే, అమెరికా సరఫరా గొలుసులు దెబ్బతింటాయి. ఉదాహరణకు, భారత్ నుంచి జనరిక్ ఔషధాలపై అమెరికా ఆధారపడుతుంది.వ్యూహాత్మక నష్టం: భారత్‌ను ఒక ముఖ్యమైన భాగస్వామిగా (ఇండోప సిఫిక్ వ్యూహంలో చైనాకు కౌంటర్‌గా) కోల్పోవడం వల్ల అమెరికా, ఆసియా ప్రాంతంలో ప్రభావం తగ్గుతుంది. పాకిస్థాన్‌తో సంబంధాలు ఆగిపోతే, ఆఫ్ఘనిస్థాన్, మధ్య ఆసియాలో అమెరికా యొక్క గూఢచర్య సామర్థ్యాలు దెబ్బతినవచ్చు.ప్రపంచ వాణిజ్యం: అమెరికా ఈ రెండు దేశాలతో వాణిజ్యాన్ని ఆపితే, ఇతర దేశాలు (చైనా, రష్యా) ఈ శూన్యతను పూరించే అవకాశం ఉంది, దీనివల్ల అమెరికా ప్రపంచ ఆర్థిక ప్రభావం తగ్గవచ్చు. ఎవరికి ఎక్కువ నష్టంపాకిస్థాన్: దాని చిన్న ఆర్థిక వ్యవస్థ, అమెరికాపై ఎక్కువ ఆధారం, ఇప్పటికే ఉన్న ఆర్థిక సంక్షోభం కారణంగా పాకిస్థాన్ అత్యధిక నష్టాన్ని చవిచూస్తుంది. చైనా సహాయం ఉన్నప్పటికీ, దీర్ఘకాల రుణ భారం, సైనిక బలహీనత పాకిస్థాన్‌ను ఎక్కువ ప్రమాదంలోకి నెట్టవచ్చు. భారత్: భారత్ కూడా నష్టపోతుంది, దేశీయ ఉత్పత్తి సామర్థ్యం వల్ల ఈ నష్టాన్ని తట్టుకోగలదు.అమెరికా: అమెరికా కానీ దాని ప్రపంచ ఆర్థిక సంబంధాలు ఈ ప్రభావాన్ని తగ్గిస్తాయి.

# మద్యం మాఫియా.. ఏజెన్సీలో అడ్డగోలు దందా...

**ఎక్కడపడితే అక్కడ ...తాగినోడుకి తాగినంత...**
**కిరాణా షాపుల్లోనూ కావాల్సిన బ్రాండ్లు...ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మకాలు...**
**చోద్యం చూస్తున్న అధికారులు...బెల్టు షాపులను అరికట్టండి...**
**నిబంధనలు పాటించని దుకాణాలను నియంత్రించండి.**
**సామాజిక సేవకులు కర్నే బాబురావు**

భద్రాద్రి కొత్తగూడెం , ఏజెన్సీ ప్రాంతమైన పినపాక నియోజకవర్గం లోమద్యం మాఫియాకు అడ్డూ అదుపు లేకుండా పోతోందని,లక్షల్లో మద్యాన్ని కొనుగోలు చేస్తున్న వ్యాపారులు అక్రమంగా కోట్ల రూపాయలకుపడగలెత్తేందుకు మాఫియాకు తెరలేపారని, ఎమ్మార్పీ కంటే అధిక ధరలతో అడ్డగోలుగా దందా చేస్తున్నారని, సామాజిక సేవకులు కర్నే బాబురావు ఆరోపించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో మద్యం షాపుల వ్యాపారులు సిండికేట్ తో విచ్చలవిడి అమ్మకాలకు తెర లేపారన్నారు.అధికారుల కనుసన్నల్లోనే 24 గంటల పాటు బెల్ట్ షాపులలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. ఓవైపు ప్రభుత్వ వైన్ షాపులలో మరో వైపు బెల్ట్ షాపులలో అధిక రేట్లకు మద్యం విక్రయాలు జరుగుతున్నా, ఎక్సైజు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అధిక ధరలపై మద్యం ఆగడాలపై ఫిర్యాదు చేసేందుకు ఎవరైనా ఎక్సైజ్ కార్యాలయానికి వెళితే మాత్రం అక్కడ అధికారులు అందుబాటులో ఉండరని, కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి ఎవరైనా మద్యం ఆగడాలపై ప్రశ్నిస్తే.. ‘నిజమా? మా దృష్టికి రాలేదే’.? అంటూ? అమాయకపు చూపులు చూడటం అధికారులకు పరిపాటిగా మారిందన్నారు. మండల కేంద్రంలో ఎక్కడపడితే అక్కడ తాగినోడుకి తాగినంత...మందు మస్తుగా దొరుకుతున్నదని, ఏ ఊర్లె చూసినా, ఏ సందులో చూసినా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లెక్క వెలుస్తున్నాయన్నారు. పగలు రాత్రి తేడా లేకుండా వాటిలో మద్యం బహిరంగంగా విక్రయిస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడ చూసిన వైన్ షాప్ టు వయా బెల్టు షాప్ ల అక్రమ రవాణా ఆర్టీసీ కార్గో రవాణాను తలపిస్తుందన్నారు. ఏజెన్సీలో అధిక ధరలతో అక్రమ దందా, మూడు పువ్వులు ఆరు కాయలుగా తేజరిల్లుతోందన్నారు. ఈ విషయంలో సంబంధిత ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతోందన్నారు. పట్టపగలే బెల్టు షాపులకు మద్యం తరలివెళ్తున్న, తెలిపినప్పటికీ, మద్యం అక్రమ విక్రయాల పట్ల ఎక్సైజ్ అధికారులు తమకేమీ పట్టవు అన్నట్టు గాఢ నిద్రలో మునిగి పోయారని విమర్శించారు.మరోవైపు బెల్ట్ షాపుల వల్ల మద్యపానం వినియోగం పెరగడమే కాకుండా నియంత్రణ లేని మద్యం అమ్మకాలతో అనేకమంది అప్పుల పాలవుతున్నారని, మహిళలు వేధింపులకు గురవుతారని,అల్లరి మూకలు పెట్రేగి పోతాన్నారని బెల్ట్ షాపులను ఎక్కడకక్కడ కట్టడి చేయాలన్నారు.

# ఈ నెల 17 వ తేదీన జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, మే 14 (శ్రీచక్ర): ఈ నెల 17 వ తేదీన జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 17 వ తేదీన జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 17 వ తేదీన ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించను న్నారని తెలిపారు. తొలుత ముఖ్యమంత్రి ఓర్వకల్లు ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారని, అక్కడి నుండి సి క్యాంప్ రైతు బజార్ లో ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటా రని కలెక్టర్ తెలిపారు. రైతు బజార్ లో ముఖ్యమంత్రి ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులు, ఇద్దరు రైతులతో మాట్లాడతారన్నారు. అనంతరం నగరం లోని కేంద్రీయ విద్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. ఈ సారి స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర థీమ్ "బీట్ ది హీట్" అనే అంశం వల్ల జరుగుతోందన్నారు..అందుకనుగుణంగా సి క్యాంపు రైతు బజార్తో పాటు నగరంలో కూడా స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర సందర్భంగా తగిన పారిశుధ్య చర్యలు చేపట్టాలని కలెక్టర్ మునిసిపల్ కమిషనర్ ను ఆదేశించారు. రైతు బజార్ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ ఇన్చార్జిగా వ్యవహరిస్తారని,ఆదోని సబ్ కలెక్టర్ సహాయకులుగా ఉంటారని కలెక్టర్ తెలిపారు..ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సి క్యాంపు రైతు బజార్ లో తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజా వేదిక లో పి4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో మాట్లాడతారని, అనంతరం ముఖ్యమంత్రి స్పీచ్ కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ..అదేవిధంగా కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ విజన్ ప్లాన్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని కలెక్టర్ కర్నూలు మున్సిపల్ కమిషనను ఆదేశించారు.. 3000 మంది ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొంటారనిఅందుకుఅనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు.. వేదిక ఇన్చార్జిగా జెడ్పి సీఈవో వ్యవహరిస్తారన్నారు.. బ్యాక్ డ్రాప్, సీటింగ్ అరేంజ్మెంట్ ఏర్పాట్లు చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. సీఎం పర్యటన సందర్భంగా పోలీస్ శాఖ తగిన బందోబస్తు ఏర్పాట్లు చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రజా వేదిక వద్ద బారికేడింగ్ ఏర్పాటు చేయాలని, ఆర్ అండ్ బి ఎస్ ఈ ని ఆదేశించారు. అదే విధంగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించేందుకు రెండు పిజిఆర్ఎస్ కౌంటర్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ ని ఆదేశించారు.. సౌండ్ సిస్టమ్ అరేంజ్మెంట్, ఇంటర్నెట్ కనెక్షన్ లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు.. ప్రజలకు త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నీ ఆదేశించారు.. మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు...మెడికల్ క్యాంప్ లు, ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ డిఎమ్హెచ్ఓ ను ఆదేశించారు.. పార్కింగ్ ప్రదేశాలను గుర్తించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఎస్పీ, ఆర్డీఓ, ఆర్ అండ్ బి ఎస్ఈ లను ఆదేశించారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, ఆర్డీవోలు భరత్ నాయక్, సందీప్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు చిరంజీవి, అజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, కొండయ్య, అనురాధ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టర్ పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత తో కలిసి రైతు బజార్, కేంద్రీయ విద్యాలయ పక్కన ప్రజా వేదిక ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలించారు.. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.. తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.. పర్యటనలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు తిక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

## నగరమంతా ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



కర్నూలు, మే 14(శ్రీచక్ర):,నగర వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేశామని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని 52 వార్డుల్లో ప్రత్యేక సిబ్బందితో, జెసిబిలతో పూడికతీత పనులు చేపట్టామని, అలాగే హంద్రీ నదిలో పేర్కొన్న ముళ్లపొదల తొలగింపు పనులు సైతం చురుగ్గా సాగుతున్నాయన్నారు. వెలువడిన వ్యర్థాలతో రాజ్ విహార్ ఎల్లమ్మ ఆలయం నుండి బుధవారపేట వరకు హంద్రీ తీరాన బండ్ రహదారి నిర్మాణానికి వినియోగిస్తున్నామని కమిషనర్ తెలిపారు. సుద్దవాగులో వ్యర్థాల తొలగింపు పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని, తీసిన వ్యర్థాలను సుద్దవాగు నుండి తరలిస్తున్నామని అన్నారు. నగర ప్రజలు సైతం నగరపాలకకు సహకరించి తమ ఇళ్ళలో వెలువడే వ్యర్థాలను పారిశుధ్య సిబ్బందికే అప్పగించాలని కమిషనర్ ప్రజలను కోరారు. వ్యర్థాలను మురుగు కాలువల్లో వేయరాదని, అలాగే వాటిపై శాశ్వత నిర్మాణాలు సైతం చేపట్టరాదని సూచించారు. తద్వారా పరిసర ప్రజలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. ఏవైనా పారిశుధ్య సమస్యలుంటే నగరపాలక హెల్ప్ లైన్ నెంబర్ 7422992299 కు లేదా పురమిత్ర యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ సూచించారు.

## 'మన మిత్ర' సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు**




కర్నూలు, మే 14(శ్రీచక్ర): రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో అందిస్తున్న ఈ–సేవలను నగర పౌరులు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు సూచించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి 'మన మిత్ర' బ్యానర్ బోర్డులను మేనేజర్ అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలను ప్రజలకు అత్యంత సులువుగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర పేరుతో వాట్సప్ గవర్నెనెన్స్ తీసుకొచ్చిందన్నారు. వాట్సాప్‌లో 9552300009 నెంబర్ ద్వారా వివిధ రకాల ధృవీకరణ పత్రాలు, పన్ను చెల్లింపులు తదితర సేవలను ప్రతి పౌరుడు తన మొబైల్‌లోనే పొందవచ్చని తెలిపారు. దీనిని విస్తృత ప్రచారం కల్పించేందుకు ప్రతి సచివాలయం వద్ద బ్యానర్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు మేనేజర్ వెల్లడించారు

## కాబోయే వధూవరులకు బంగారం పుస్తెలు, పట్టు వస్త్రాలు పంపిణీ



కర్నూలు, మే 14 (శ్రీచక్ర): మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని, మే 16 తేదీన వివాహం చేసుకుంటున్న జంటలకు బుధవారం టీజీ స్వగృహంలో పట్టు వస్త్రాలు, కాలీ మెట్టెలు, బంగారు తాళిబొట్టు పంపిణీ చేశారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం 75 జంటలు మే 16న వివాహంతో ఒక్కటి కానున్నారు. వీరందరికీ మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ సతీమణి రాజ్యలక్ష్మి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ సతీమణి శిల్పా భరత్, మౌర్యలు ఈ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులకు పట్టి వస్త్రాలను పంపిణీ చేశారు. ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా మే 16న ఒక్కటయ్యే వారికి తమ కుటుంబం నుంచి సహాయ సహకారాలు ఉంటాయని వారు తెలిపారు. ఈసారి వివాహం చేసుకున్న వారికి ఒక్కొక్క జంటకి తాళిబొట్టు, పట్టు వస్త్రాలతో పాటు 80 వేల రూపాయల నగదును కూడా అందజేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం ఇలాగే కొనసాగుతుందని టీజీ కుటుంబ సభ్యులు తెలిపారు.

## పేదల పాలిట ఆపద్బాంధవుడు టీజీ వెంకటేష్

**-రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, జనసేన ఇన్ చార్జ్ లక్ష్మన్న**




మంత్రాలయం, మే14, (శ్రీచక్ర) : నిరుపేదుల పాలిట ఆపద్బాంధవుడు టీజీ వెంకటేష్ అని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ బి లక్ష్మన్న అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, టీజీ వెంకటేష్ ఏ రోజు పదవుల కోసం పాకులాడలేదని, ఆయన ఎమ్మెల్యేగా,రాష్ట్రమంత్రిగా, రాజ్యసభ ఎంపీగా పదవులను అలంకరించారు. కానీ ప్రజల కోరిక ఒకటి మిగిలిపోయింది అది కర్నూల్ లోక్ సభ పార్లమెంట్ మెంబర్గా చూడాలనేది ప్రజల కోరిక. టీజీ వెంకటేష్ ను కేంద్ర మంత్రిగా చూడాలనేది ప్రజల కోరిక.ఆయన ఏ పదవిలో ఉన్న ఆయన దగ్గరికి పోయిన వారిని ఆప్యాయంగా పలకరించి తన వంతుగా ఏమి సహాయం చేయాలో అది చేస్తున్నారని తెలిపారు. అందుకే ఆయన ఆపద్బాంధవుడు అయ్యాడని కితాబు ఇచ్చారు. ఆయన బీసీలతో కలిసి పెరిగాడు. మరీ ముఖ్యంగా వాల్మీకి బోయలకు ఆప్తమిత్రుడు. ఆయన జీవితంలో అత్యంత ఆప్త మిత్రులు ఎవరన్నా ఉన్నారంటే అది దివంగత బడన్నగారి రంగప్ప, దివంగత బి ఆంజనేయులు అని గుర్తు చేశారు. టీజీ వెంకటేష్ ఆదోని బోయ గేరిలో చిన్నప్పటి నుంచే కర్ర సాము నేర్చుకున్నారు. ధైర్య,సహసాలలో ఆరితేరిన వారు. ఓసి బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలతో కలిసిపోయి జీవిస్తున్నారు. అన్ని మతాల వారిని సమానంగా గౌరవిస్తారు. ఎవరు ఏది సహాయం అడిగినా తన వంతు సహాయం చేస్తున్నారు. అందుకే టీజీ వెంకటేష్ కలియుగ వెంకటేశ్వరుడైనాడు అని బి లక్ష్మన్న పొగిడారు. రాయలసీమలోని అన్ని జిల్లాల అభివృద్ధి కోసం,రాయలసీమ హక్కుల కోసం పోరాటం చేస్తున్న ఏకైక వ్యక్తి మన టీజీ వెంకటేష్ అని ఆయన అన్నారు. రాజకీయాల నుంచి రిటైర్మెంట్ కాకుండా ఇంకా ఉన్నత పదవులు అలంకరించి రాయలసీమను మరి ముఖ్యంగా కర్నూలు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుచున్నామన్నారు. ఈ సమావేశంలో బివి రవిచంద్ర, బివి రాజేష్, బి వరప్రసాద్, బి రాఘవేంద్ర, బి రఘు, మొదలగు నాయకులు పాల్గొన్నారు.


## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు కిట్లు పంపిణీ

**మే 31వ తేది వరకు వేసవి క్రీడా శిక్షణ శిబిరాల నిర్వహణ**
**8-14 సం.ల విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత శిక్షణ**
**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**



నంద్యాల, మే 14(శ్రీచక్ర) :-వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు అవసరమైన కిట్లను పంపిణీ చేసామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి శాఖ అధికారి ఎం.ఎన్.వి.రాజు, శిక్షకులు, క్యాంపు కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, శాప్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 50 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ క్రీడా శిక్షణ శిబిరాల ద్వారా 8 సం.ల నుండి 14 సం.ల చిన్నారులకు ఉచితంగా శిక్షణను ఇచ్చి వారిలో ఉన్న క్రీడా స్ఫూర్తిని వెలికి తీసే అవకాశం ఉంటుందన్నారు. ఇందుకు గాను క్రీడా శిక్షణ శిబిరాలకు వాలీబాల్, ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, సాఫ్ట్ బాల్, బాల్ బ్యాట్మెంటన్, యోగ, టైక్వాండో, బాక్సింగ్, కబడి, కోకో, ఆర్చరీ కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ప్రతి శిక్షణా శిబిరానికి 5 వేల విలువ గల క్రీడా కిట్లు, క్యాంపు ఇంఛార్జి కు గౌరవ వేతనం 1500ల రూపాయలు, క్యాంపు నిర్వహణ నిమిత్తం 500 రూపాయలు మొత్తంగా 50 క్రీడా శిక్షణ శిబిరాలకు రూ. 3.50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ శిక్షణా శిబిరాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. వేసవి క్రీడా శిక్షణ శిబిరాల్లో శిక్షణ తీసుకోవాల్సిన ఆసక్తి గల విద్యార్థినీ, విద్యార్థులు క్రీడా యాప్ ద్వారా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## డ్రంకెన్ డ్రైవ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు చేపట్టిన ... కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు



కర్నూలు, మే 14 (శ్రీచక్ర): కర్నూల్ జిల్లా ఇంచార్జి ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు మంగళవారం రాత్రి డ్రంకెన్ డ్రైవ్ ,ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించారు. డ్రంకెన్ డ్రైవ్ లో ఇద్దరు పట్టుబడ్డారు. కేసులు నమోదు చేసి కోర్టులో హజరు పరిచారు. కర్నూలు జెఎఫ్ సి ఎం కోర్టు వారు ఒక్కొక్కరి పై రూ. 10 వేల జరిమానా విధించారు. బహిరంగప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన 6 మంది పై ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారు. కర్నూలు జె ఎఫ్ సి ఎం కోర్టు వారు ఒక్కొక్కరిపై రూ. 1000 జరిమానా విధించారు.

## శ్రీ దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్టాపన.. -పీఠాధిపతులకు తులాభారం





మంత్రాలయం, మే14(శ్రీచక్ర) : ఆదోని పట్టణంలో బుధవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ దత్తాత్రేయ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ముందుగా ఆదోని చేరుకున్న పీఠాధిపతులకు శ్రీ మఠం శిష్యులు, భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం నూతనంగా పునరుద్ధరించ బడిన శ్రీ దత్తాత్రేయ విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చారు. అనంతరం మంగరాయ ఆలయాన్ని సందర్శించి మంగరాయ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. శ్రీ మఠం శిష్యులు, భక్తులు పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలకు తులాభారం చేసి గురువందనం సమర్పించారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్రస్థాయి అవార్డు పొందినందుకు జిల్లా కలెక్టర్ ను అభినందించిన ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ.



భీమవరం మే 14 (శ్రీ చక్ర )పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మే 8న రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని తణుకు నియోజకవర్గం శాసనసభ్యులు ఆరుమిల్లి రాధాకృష్ణ కలిసి శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరుమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ మానవతా సేవల్లో చూపిన విశేష కృషికి గుర్తింపుగా జిల్లా కలెక్టర్ నాగరాణి రెడ్ క్రాస్ రాష్ట్ర అవార్డు పొందటం పశ్చిమగోదావరి జిల్లా వాసులకు గర్వకారణం అన్నారు. వరదల సమయంలో కలెక్టర్ నాగరాణి స్వయంగా నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని తక్షణ సహాయం అందించడంలో ఆమె తీసుకున్న చొరవ అభినందనీయం అన్నారు. ఈ అవార్డు ఆమె సేవాభావానికి, మానవతా కార్యక్రమాలపైన ఉన్న నిబద్ధతకు గుర్తింపుగా నిలుస్తోంది అన్నారు.

## జిల్లాలో ఫేజ్ -1 రీసర్వే మే నెలాఖరి నాటికి పూర్తిచేసి గెజిట్ నోటిఫికేషన్ విడుదలకు చర్యలు తీసుకోవాలి. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.



భీమవరం మే 14 శ్రీ చక్రబుధవారం భీమవరం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రీ సర్వే, పి జి ఆర్ ఎస్, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, తదితర అంశాలపై గూగుల్ మీ ద్వారా ఆర్డీవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, సర్వే అధికారులతో సమీక్షించారు. రి సర్వేపై సమీక్షిస్తూ జిల్లాలో ఫేజ్ -1 లో ఉన్న గ్రామాలలో రీసర్వే మే నెలాఖరి నాటికి పూర్తిచేసి గెజిట్ నోటిఫికేషన్ విడుదలకు చర్యలు తీసుకోవాలన్నారు. అలానే ఫేజ్ 2 రిసర్వే పనులను వేగవంతం చేయాలన్నారు. పి జి ఆర్ ఎస్ దరఖాస్తులపై సమీక్షిస్తూ రెవిన్యూకు సంబంధించిన పిటిషన్లు పరిష్కరించే సమయంలో అవగాహనతో పరిశీలించి నిబంధనలు ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో ఏ ఐ టెక్నాలజీని ఉపయోగించడం జరుగుతుందని తద్వారా సమస్యలు నాణ్యతతో పరిష్కరించుకోవచ్చని అన్నారు. జిల్లాలో అందరికీ ఇళ్ళు పథకం కింద గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు భూమిని కేటాయించేందుకు మార్గదర్శకాలతో ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేయడం జరిగిందని అన్నారు. అర్హత గల లబ్ధిదారులు సచివాలయాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై దోసిరెడ్డి, జిల్లా ఇంచార్జ్ సర్వే అధికారి కె .శ్రీనివాస్, కలెక్టరేట్ సూపర్డెంట్ సి హెచ్ రవికుమార్, డిప్యూటీ తహసిల్దార్ ఎం.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ ఎదుట అఖిల పక్ష కార్మిక సంఘాల అందోళన

విశాఖపట్నం,విశాఖ స్టీల్ యాజమాన్యం క్రమ శిక్షణ పేరుతో స్టీల్ కార్మికుల పై సస్పెన్షన్, షో కాజ్ నోటీసులు తక్షణం ఎత్తివేయాలని స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు యాజమాన్యం డిమాండ్ చేశారు. స్టీల్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ఏఐటియుసి అధ్యక్షు లు కె ఎస్ ఎన్ రావు అధ్యక్షత వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి స్టీల్ సిఐటియు గౌరవ అధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ స్టీల్ యాజమాన్యం క్రమశిక్షణ పేరుతో నియంతృత్వాన్ని ప్రదర్శిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మికులను వారి హక్కులను కూడా కాలరాస్తూ నేడు యాజమాన్యం కార్మిక వర్గాన్ని తీవ్ర భయభ్రాంతు లోకి నెడుతోందని ఆయన వివరించారు. ఈ స్థితి కొనసాగదని యాజమాన్యం పునరాలోచించి తగు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ మృతి

ఏలూరుఏలూరు జిల్లా పోలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం చోటుచేసుకుంది. కుంకాల గ్రామానికి చెందిన గిరిజన మహిళ శిరీష ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరింది. కొంతసేపటికే మహిళ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. నర్సులు చికిత్స అందించడంతోనే శిరీష మృతి చెందిందని ఆమె భర్త ఆరోపిస్తున్నాడు. శిరీష మృతదేహంతో ఆసుపత్రి బయట ఘోరంగా విలపిస్తున్నాడు. దీనికి సంబంధించిన వీడియో నెటిజన్లను కంటతడి పెట్టిస్తోంది.

# సంభవించినప్పుడు ప్రజలు ఏ విధంగా స్పందించాలి అనే అంశంపై మాక్ డ్రిల్











భీమవరం మే 14 (శ్రీ చక్ర )×విపత్కర పరిస్థితుల్లో ప్రజా భద్రత మరియు శ్రేయస్సు కొరకు అధికారులు, సామాన్య పౌరులు అనుసరించాల్సిన విధివిధానాలపై జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , స్వీయ పర్యవేక్షణలో జిల్లాలోని వివిధ అత్యవసర సేవా విభాగాల సమన్వయంతో మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని బుధవారం భీమవరం బస్టాండ్ లో నిర్వహించారు. అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలు ఏ విధంగా స్పందించాలి, ఏ విధంగా తమను తాము రక్షించుకోవాలి, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా పరిసర ప్రాంత ప్రజలను ఏ విధంగా అప్రమత్తం చేయాలి అనే అంశాలపై రాష్ట్ర విపత్తుల సహాయబలం ( ఏపీ ఎస్ డి ఆర్ ఎఫ్), అగ్నిమాపక, పోలీస్, రెవిన్యూ, వైద్య శాఖలు సంయుక్తంగా బుధవారం భీమవరం కొత్త బస్టాండ్ ఆవరణలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి సమక్షంలో మాక్ డ్రిల్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి చదవడం నాగరాణి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, అగ్నిప్రమాదాలు, తుపాను, వరదల సమయంలో ప్రజలు ఏవిధంగా స్పందించాలి, ప్రజలు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే వివిధ అంశాలపై అవగాహన కలిగించేందుకు మాక్ డ్రిల్ ను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా బాంబు బ్లాస్ట్, అగ్ని ప్రమాదం, గ్యాస్ లీకేజ్, భవనాలు కూలిన సందర్భంలో ఏ విధంగా సురక్షితంగా బయటపడాలో ఏ ఏ శాఖలు ఏ విధంగా సేవలు అందిస్తాయో ఉదాహరణలు చూపిస్తూ చక్కగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడం కోసం భవిష్యత్తులో ఇటువంటి మాక్ డ్రిల్ కార్యక్రమాలు మరిన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఇటువంటి మాక్ డ్రిల్స్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా భవిష్యత్తులో ప్రజలు తమను తాము రక్షించుకోవడంతోపాటు ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా కాపాడుకోవచ్చు అన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ.... అనుకోని సంఘటనలు జరిగినప్పుడు అప్పటికప్పుడు ఏ విధంగా స్పందించాలో తెలియదని, దానివల్ల అనేక అనర్థాలు జరుగుతాయని, ఇటువంటి మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా ప్రజలకు అవగాహన కలిగి ప్రమాదాల బారి నుండి బయటపడవచ్చు అన్నారు. ఏపీ ఎస్ డి ఆర్ ఎఫ్, రెవిన్యూ, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖలు సమన్వయంతో మాక్ డ్రిల్ చక్కగా నిర్వహించారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ వి. భీమారావు గారు, ఎస్డిఆర్ఎఫ్ కమాండెంట్ ఎం.నాగేంద్రరావు గారు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎ. శ్రీనివాసరావు గారు,ఆర్మ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీ కె.వెంకట్రావు గారు మరియు రెవిన్యూ, విద్యుత్తు, మెడికల్, అగ్నిమాపక శాఖ మున్సిపల్, ఏపీఎస్ఆర్టీసీ, తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎయిమ్స్ లో రోబోటిక్ సర్జరీలు



అమరావతి, మే 14, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పరిధిలో ఉన్న మంగళగిరి ఎయిమ్స్ ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందిస్తోంది. ఎయిమ్స్‌లో ఉన్న విభాగాలతోపాటు తాజాగా గుండెకు సంబంధించి సర్జరీ విభాగాన్ని ప్రారంభించినట్లు ఎయిమ్స్ డైరెక్టర్ అహంథెం సాంతా సింగ్ తెలిపారు. ఎయిమ్స్‌లో గుండెకు సంబంధించిన అన్ని పరీక్షల నిర్వహణకు అవసరమైన పరికరాలూ అందుబాటులోకి రాగా.. ఇటీవల ఓపెన్ హార్ట్ సర్జరీని కూడా విజయవంతంగా నిర్వహించి నట్లు చెప్పారు. ఎయిమ్స్‌లో రోబోటిక్ సర్జరీలను ప్రారంభించామ న్నారు. ఎయిమ్స్‌లో నర్సింగ్ కళాశాల విద్యార్థులతో ప్రపంచ నర్సింగ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాక్‌థాన్‌ను నిర్వహించారు. ఎయిమ్స్ నుంచి మంగళగిరి అంబేద్కర్ విగ్రహం కూడలి వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కార్డియాక్ అరెస్ట్ సమయంలో అత్యవసరంగా నిర్వహించాల్సిన సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. మంగళగిరిలోని ఎయిమ్స్‌ని ముఖ్యమంత్రికి అత్యవసర వైద్యసేవల నిమిత్తం కంటింజెన్సీ ఆసుపత్రిగా కూడా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇప్పటి వరకు మణిపాల్ ఆసుపత్రి ఒక్కటే కంటింజెన్సీ ఆస్పత్రిగా ఉంది. కేంద్రం విభజన చట్టం ప్రకారం అమరావతి పరిధిలోని గుంటూరు జిల్లా మంగళగిరిలో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు అక్కడ పనుల్ని వేగవంతం చేస్తూ ఒక్కో విభాగాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ఇప్పటికే ఎయిమ్స్‌లో ప్రజలకు సేవలు కూడా అందుతున్నాయి. ఈ మేరకు ఇటీవల ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ నిర్మాణం కోసం భూమిని కేటాయించారు. నేషనల్ హైవే పక్కన 10ఎకరాల భూమి కోసం ప్రతిపాదనలు పంపించారు. 183 ఎకరాల్లో నిర్మించిన ఎయిమ్స్‌లో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కాలేదు.. ఈ విషయాన్ని గమనించి, అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ చొరవతో.. ఎయిమ్స్‌కు వెళ్లే దారిలో నేషనల్ హైవే పక్కన కొలనుకొండలో 10 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు అక్కడ ట్రామా కేర్ ఏర్పాటుకు అడుగులుపడుతున్నాయి. ఎయిమ్స్‌కు 965 పడకలు మంజూరు కాగా.. ప్రస్తుతం 650 ఉన్నాయి. ఈ సంఖ్యను పెంచడంతో పాటు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారువిమ్స్ లో మోకాళ్ల ఆస్పత్రికి ఆపరేషన్లువిశాఖపట్నంవాసులకు తీపికబురు.. రూపాయి ఖర్చు లేకుండా మోకాళ్ల నొప్పులకు ఫ్రీగా ట్రీట్మెంట్ అందుతోందని మీకు తెలుసా. అవును నగరంలో విమ్స్ ఆస్పత్రిలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. విమ్స్‌లోని ఎముకల విభాగానికి ఎక్కువ మంది వస్తుండగా.. మోకాళ్ల నొప్పులకు అత్యాధునిక ప్లాస్మా చికిత్స ఉచితంగా అందుబాటులో ఉంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో వేలల్లో ఖర్చయ్యే ఈ చికిత్సను విమ్స్‌లో ఉచితంగా అందిస్తున్నారు. దీని ద్వారా చాలా మంది నొప్పుల నుంచి ఉపశమనం పొందుతున్నారు. విమ్స్ ఆసుపత్రి ఇప్పుడు కేజీహెచ్‌కి మరో ఆసుపత్రిలా ఉపయోగపడుతుంది. కేజీహెచ్ దూరంగా ఉన్నవాళ్లు, శివారు ప్రాంతాల వాళ్లు ఇక్కడికి వస్తున్నారు. ప్రతిరోజు 500 నుంచి 700 మంది ఓపీకి వస్తుంటారు. అందులో 180 నుంచి 225 మంది వరకు ఆసుపత్రిలో చేరి చికిత్స తీసుకుంటారు. అన్ని విభాగాలకన్నా ఎముకల సమస్యలతో వచ్చేవాళ్లే ఎక్కువ. విమ్స్‌లో మోకాళ్ల నొప్పులకు సరికొత్త ప్లాస్మా ట్రీట్‌మెంట్ ఉంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ ట్రీట్‌మెంట్ చేయించుకుంటే చాలా డబ్బులు అవుతాయి. కానీ విమ్స్‌లో మాత్రం ఉచితంగా చేస్తున్నారు. దీని ద్వారా ఏటా వేల మంది నొప్పులు తగ్గిపోతున్నాయి. 50 ఏళ్లు దాటకుండానే చాలామంది మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారని.. కొంతమందికి మోకాళ్ల చిప్పలు అరిగిపోయి నడవలేని పరిస్థితి వస్తుంది. దీనికి ప్లాస్మా థెరపీ అనే కొత్త వైద్యం అందుబాటులో ఉంది. బయట ఆసుపత్రుల్లో ఈ ట్రీట్మెంట్ ఖరీదైనది కావడంతో పేదలు, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అలాంటి వారికి విమ్స్‌లో ఉచితంగా ప్లాస్మా చికిత్స అందిస్తున్నాము అన్నారు. ఈ ట్రీట్‌మెంట్‌లో మోకాళ్లలోని రక్తాన్ని తీసి, దాని బదులు ప్లాస్మాను ఎక్కిస్తారు. ఇలా రెండు మూడు సార్లు చేస్తే రోగులు నార్మల్‌గా నడవగలుగుతారు. ఈ విభాగంలో 5 మంది డాక్టర్లు, 10 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. తీవ్రమైన మోకాళ్ల నొప్పులతో బాధపడేవాళ్లకు పీఆర్పీ విధానంలో ట్రీట్‌మెంట్ చేస్తున్నారు అక్కడి డాక్టర్లు. దీనివల్ల రోగులు నొప్పి లేకుండా నడవగలుగుతారని.. ఈ తరహా చికిత్స రాష్ట్రంలో మరే ఇతర ప్రభుత్వాసుపత్రిలో లేదని.. ఆ ఘనత విమ్స్‌కే దక్కుతుందంటున్నారు. ఎముకల విభాగం ఓపీకి ఎక్కువ మంది వస్తుండగా.. ఫిజియోథెరపీతోనే చాలామందికి నొప్పులు తగ్గుతున్నాయట.. అవసరమైన వాళ్లకు ఆపరేషన్లు కూడా చేస్తున్నారు డాక్టర్లు. విమ్స్‌లో ఏడాదిలో మోకాళ్ల చిప్పల మార్పిడి - 38, తుంటి ఎముక - 22, ప్లేట్లెట్ రిచ్ ప్లాస్మా థెరపి(పీఆర్పీ) (మోకాళ్ల నొప్పులు ఉన్న వారికి) - 1800, ఫిజియో థెరపి - 18,000 పూర్తిచేశామంటున్నారు. విశాఖవాసులు ఈ చక్కటి అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతున్నారు విమ్స్ డాక్టర్లు.

# తెలంగాణ బాటలో ఆంధ్రా...

విజయవాడ, మే 14,నాన్‌లోకల్ కోటా రిజర్వేషన్లపై తెలంగాణ బాటలో ఏపీ పయనిస్తోంది. ఇప్పటికే తెలంగాణలో 15శాతం నాన్ లోకల్ కోటాను తెలంగాణ స్థానికత కలిగిన వారికి పరిమితం చేయగా తాజాగా ఏపీలో కూడా అదే విధానాన్ని అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్థానికేతర కోటాకు కొత్త నిర్వచనాలపై స్పష్టత ఇచ్చింది. ఏపీలో 15శాతం నాన్ లోకల్ కోటా రిజర్వేషన్లను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తాజా నిర్ణయంతో ప్రొఫెషనల్ కోర్సులు, డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి ఉన్నత విద్య కోర్సుల్లో ప్రస్తుతం అమలవుతున్న 15% నాన్ లోకల్, జనరల్ కోటా సీట్లను ఇకపై పూర్తిగా ఏపీ వారికే కేటాయిస్తారు. 2025-26 విద్యా సంవత్సరంలో నాన్ లోకల్ కోటా 15% సీట్లు ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగిన విద్యార్థులకే దక్కుతాయి. నాన్ లోకల్ సీట్లలో తెలంగాణకు చెందిన వారికి కూడా అవకాశం ఉండేది. ప్రభుత్వ ఉత్తర్వులతో తెలంగాణ సహా ఇతర రాష్ట్రాల వారికి ఈ అవకాశం ఉండదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో ఉన్నత విద్యలో ప్రొఫెషనల్ కోర్సుల్లో అడ్మిషన్లు, ఉమ్మడి ప్రవేశ పరీక్షల నిబంధనల్లో స్థానిక, స్థానికేతర నిర్వచనాలను స్పష్టం చేస్తూ ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ జీవో-20, 21, 22లను జారీ చేశారు. తెలంగాణలో స్థానికతపై ఆ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ స్థానికులకే వర్తింప చేయాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో కన్వీనర్ కోటా సీట్లు 10%లో 85% సీట్లను స్థానికులకు కేటాయిస్తారు. రెండు రీజియన్ల పరిధిలో ప్రవేశాలు..ఏపీలో స్థానికత రెండు రీజి యన్లుగా అమలు చేస్తారు. ఆంధ్ర యూనివర్సిటీ, శ్రీవేంకటేశ్వర వర్సిటీ రీజియన్లుగా స్థానికతను నిర్ణయి స్తారు. విభజన తర్వాత 10 ఏళ్లుగా ఏపీలో ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర, ఉస్మానియా రీజియన్లుగా సీట్ల భర్తీ చేసేవారు. తాజాగా ఉస్మానియా రీజియన్ ఏపీలో తొలగించారు. ఇకపై ఆంధ్ర, శ్రీవేంకటేశ్వర రీజియన్ల వారీగా సీట్లను భర్తీ చేస్తారు. ఆంధ్ర రీజియన్‌లో ఈ జిల్లాలు..ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, విశాపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలు ఏయూ పరిధిలో ఉంటాయి. ఈ జిల్లాల్లో చదివే విద్యార్థులను ఏయూ రీజియన్ స్థానికులుగా పరిగణిస్తారు. శ్రీ వేంకటేశ్వర పరిధిలో జిల్లాలు...ఉమ్మడి అనంతపురం, కర్నూలు, చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాలు ఎస్వీయూ పరిధిలో ఉంటాయి. ఈ జిల్లాల వారిని ఎస్వీ లోకల్‌గా పరిగణిస్తారు. స్థానికేతర, జనరల్ కోటా 15% సీట్ల కేటాయింపునకు కొన్ని నిబంధనలు విధించారు. ఆంధ్ర వర్సిటీ రీజియన్ అభ్యర్థులు.. శ్రీవేంకటే శ్వర రీజియన్‌లో 15% సీట్లకు పోటీ పడొచ్చు. శ్రీవేంకటేశ్వర రీజియన్ విద్యార్థులు.. ఆంధ్రా ప్రాంతంలో 15% స్థానికేతర సీట్లకు అర్హులవుతారు. ఉద్యోగ ఉపాధి కారణాల రీత్యా తల్లిదండ్రులు ఇతర రాష్ట్రాల్లో ఉంటున్నా.. ఇద్దరిలో ఎవరైనా ఒకరు గతంలో పదేళ్ల పాటు ఏపీలో నివసించిన వారై ఉంటే వారి పిల్లలు ఈ కోటాలో పోటీ పడొచ్చు. అభ్యర్థి ఏపీలో కనీసం 10 ఏళ్లు నివసించి ఉండాలి. రాష్ట్రం బయట చదువుకున్న కాలాన్ని మినహాయించిన తర్వాత పదేళ్లు ఏపీలో నివాసం ఉండాలి. అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులకు గతంలో మాదిరిగానే రీజియన్ల వారీగా ఆరు నుంచి ఇంటర్మీడి యట్ చదువును ప్రామాణికంగా తీసుకుంటారు. బీటెక్, బీఫార్మసీ, బీఎస్సీ తదితర కోర్సులకు మొదట తొమ్మిదో తరగతి నుంచి ఇంట ర్మీడియట్ వరకు వరసగా నాలుగేళ్ల చదువును పరిగణలోకి తీసుకుంటారు. 9 నుంచి ఇంటర్మీడియట్ వరకు వరసగా నాలుగేళ్లు ఆయా రీజియన్లలో చదవకపోయినా.. ఏడేళ్లలో నాలుగేళ్లు చదివి ఉండాలి. ఏడేళ్ల కాలంలో ఎక్కువ కాలం చదివిన ప్రాంతాన్ని వారి స్థానికతకు ప్రామాణికంగా తీసుకుంటారు. స్థానిక ప్రాంతంలో ఏ విద్యా సంస్థల్లోనూ నాలుగేళ్లు చదవకపోయినా.. అభ్యర్థి హాజరయ్యే అర్హత పరీక్షకు ముందు నాలుగేళ్లు ఏ ప్రాంతంలో నివాసం ఉంటే దాన్ని స్థానికతగా పరిగణిస్తారు. రెండు లేదా అంత కంటే ఎక్కువ ప్రాంతాల్లో చదివిన కాలం సమానంగా ఉంటే చివరిగా చదివిన ప్రాంతాన్ని స్థానికతగా తీసుకుంటారు. రాష్ట్రంలో ఏడేళ్లు ఏ విద్యాసంస్థల్లో చదవకపోయినా.. అర్హత పరీక్ష రాయక ముందు నుంచి ఏడేళ్ల పాటు ఏపీలో నివసించి ఉంటే స్థానిక అభ్యర్థులుగా లెక్కిస్తారు. ఏపీలో ఉన్న ఏడేళ్లలో ఎక్కడ ఎక్కువ కాలం నివసించి ఉంటారో అక్కడ స్థానికులుగా పరిగణనలోకి వస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, స్థానిక సంస్థలు, విశ్వవిద్యాల యాలు, ఇతర అనుబంధ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యో గుల పిల్లలు ఏ రాష్ట్రానికి చెందిన వారైనా నాన్ లోకల్ సీట్లకు పోటీ పడొచ్చు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల జీవిత భాగస్వాములు కూడా నాన్‌లోకల్ కోటాకు అర్హులు అవుతారు.

# రేషన్ బియ్యం దొంగలకు బిగ్‌షాక్

కాకినాడ, మే 14, సివిల్ సప్లై వ్యవస్థ ద్వారా పేదలకు చౌకధరకే బియ్యం పంపిణీ చేస్తోంది ప్రభుత్వం. ఇందులో పందికొక్కుల్లా మారిన కొందరు ఈ పేదల బియ్యాన్ని దారి మళ్లిస్తూ జేబులు నింపకుంటున్నారు. ఇప్పటి వరకు ఇలాంటి కేసుల్లో ఇరుక్కున్న వారంతా చిన్న చిన్న జరిమానాలు, శిక్షలతో బయటపడుతున్నారు. ఇకపై అలా చేయడానికి వీల్లేకుండా ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. ఏపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో రేషన్ బియ్యం దొంగలకు గట్టి దెబ్బే తగలనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే రేషన్ బియ్యం దారి మళ్లించేవారిపై రౌడీషీట్ తెరవాలని ఆదేశించారు. దీంతో ప్రజాపంపిణీ వ్యవస్థ అయిన రేషన్ డిపోల నుంచి, ఇతర మార్గాల నుంచి పీడీఎస్ బియ్యం దారిమళ్లించే వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఇకపై అయినా పేదలకు చెందాల్సిన పీడీఎస్ బియ్యం దోపిడీకి అడ్డుకట్టపడుతుందంటున్నారు.సివిల్ సప్లై వ్యవస్థ ద్వారా రేషన్‌డిపోలకు చేరుతోన్న రేషన్ బియ్యం పలు రకాలుగా పక్కదారిపడుతోంది. చాలా మంది కార్డుదారులు తమకు అవసరం లేకపోయిన బియ్యాన్ని అదే రేషన్ డీలర్లకు అమ్మేస్తున్నారు. లేదా దళారులుకు అమ్ముతుంటారు. ఈ రకంగానే చాలా వరకు బియ్యం పక్కదారిపడుతోంది. వీటిని భారీ మొత్తంలో నిల్వ చేస్తోన్న దళారులు తిరిగి మిల్లర్లకు అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. దీంతో అసలు ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది.. పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసిన మిల్లర్లు వాటిని రీపాలిష్ చేసి ఆకర్షిణీయమైన ప్యాకింగ్‌లు చేసి మళ్లీ అవే బియ్యాన్ని బహిరంగ మార్కెట్‌లో దర్జాగా అమ్ముతున్నారు. భారీ ధరలకు విక్రయాలు చేస్తున్నారు.. చాలా మంది సన్నగా పాలిష్ పెట్టిన బియ్యం అని కొనుగోలు చేస్తున్నారు. కానీ అవి రేషన్ బియ్యమేనని గ్రహించక అధిక ధరకు కొనుగోలు చేస్తున్నారు. మిల్లర్లు మరో రకమైన మోసాలకు పాల్పడుతున్నారు. తమ వద్ద నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యం తిరిగి ప్రభుత్వానికే విక్రయిస్తూ సొమ్ములు చేసుకుంటున్నారు. కొందరు బడా బాబులు అయితే భారీ మొత్తంలో నిల్వ చేస్తున్న పీడీఎస్ బియ్యం వేరే ప్యాకింగ్‌ల్లోకి మార్చి వాటిని విదేశాలకు తరలిస్తున్నారు. కాకినాడ పోర్టు ద్వారా ఎగుమతి చేస్తున్నారు. అందుకే కాకినాడ పోర్టులో సివిల్ సప్లై శాఖ మంత్రి పలు దఫాలు ఆకస్మిక దాడులు చేసి గొడౌన్లలో ఎగుమతులకు నిల్వచేసిన పెద్దఎత్తున బియ్యంను గుర్తించి సీజ్ చేయించారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సైతం కాకినాడ పోర్టులో ఆకస్మిక తనిఖీలుచేసి స్టెల్లా షిప్ గొడౌన్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భారీగా రేషన్ బియ్యాన్ని సీజ్ చేశారు.అత్యవసర సరకుల చట్టం 1955 చట్టం ద్వారా 6ఏ కేసులు నమోదు చేస్తున్నారు అధికారులు. అత్యవసర సరకులను చట్టవిరుద్ధంగా అక్రమ రవాణాచేయడం, లేదా స్వాధీనం చేసుకొని నిల్వ ఉంచడం గుర్తిస్తే ఈ సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తున్నారు. అయితే ఈ తరహాలోనే రేషన్ బియ్యం అక్రమంగా నిల్వచేయడం, అక్రమంగా రవాణా చేస్తు చిక్కుతున్న సందర్భాల్లో 6ఏ కేసులు అధికారులు నమోదు చేస్తున్నారు. ఈ నేరం రుజువైతే మూడు నెలల పాటు జైలు, లేదా జరిమానా శిక్ష పడుతుంది. నేర తీవ్రత ఎక్కువైనా శిక్షలు తక్కువగా ఉండడం, ఏ మాత్రం భయపడని అక్రమార్కులు మళ్లీ పీడీఎస్ బియ్యం దోపిడీలకు పాల్పడుతున్నారు. నిందితుడు మళ్లీ ఇలాంటి నేరాలకు పాల్పడితే శిక్ష తీవ్రత పెరిగి ఆరు నెలల నుంచి ఏడు సంవత్సరాల వరకు జైలు, జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయి. కేసులు నమోదుల సమయంలో రాజకీయ ఒత్తిళ్లు తదితర కారణాలతో వేరే కొత్త వ్యక్తులపై కేసులు నమోదు చేయడంతో శిక్షలు పడకుండా అక్రమార్కులు తప్పించుకుంటున్నారు. దీంతో చాలా ఈజీగా డబ్బులు సంపాదించుకుంటున్న అక్రమార్కులు మళ్లీమళ్లీ పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రేషన్ అక్రమ బియ్యం మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటోంది.. ఇందులో భాగంగా 2024 డిసెంబర్ నాటికి 1066 కేసులు నమోదు కాగా 729 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.. ఇందులో కాకినాడ జిల్లా, ప్రకాశం జిల్లాలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయి. 729 మందిని ఈ కేసుల్లో అదపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపారు. 60 టన్నుల వరకు పీడీఎస్ బియ్యం స్వాధీనంచేసుకోగా కాకినాడ జిల్లాలో 25, 386 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాకినాడలో గుర్తించిన 50,000 మెట్రిక్ టన్నుల బియ్యంలో ఇది ఒక భాగంగా అధికారులు చెబుతున్నారు.పేదలకు చెందాల్సిన పీడీఎస్ బియ్యం అక్రమార్కుల పాలవ్వడంపై కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముందు నుంచి సీరియస్‌గా తీసుకుంది. ఈనేపథ్యంలోనే కాకినాడ పోర్టు కేంద్రంగా జరుగుతోన్న అక్రమ పీడీఎస్ బియ్యం ఎగుమతులపై దృష్టిసారించి పలు కేసులు నమోదు చేసింది. తాజాగా పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, ఎగుమతులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరింత కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశించారు. ఈనేపథ్యంలోనే పీడీఎస్ బియ్యం అక్రమంగా దోచుకుంటున్న వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేయాలని ఆదేశించడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఇంతవరకు 6ఏ కేసులతో ఏం ఫరవాలేదని భావించి తమ అక్రమ దందా చేస్తోన్నవారికి ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో కంటిమీద కునుకు కరువైన పరిస్థితి తలెత్తుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు..

## కోట్ల ఇంటి పేరు కనుమరుగునా

కర్నూలు, మే 14, మాజీ ముఖ్యమంత్రి కుమారుడు కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి రాజకీయాల్లో ఉన్నారా? లేదా? అని అనిపించేలా ఉంది. గతంలో ఏ పదవీ లేనప్పుడే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి యాక్టివ్ గా తిరిగే వారు. అంతేకాదు నిరంతరం ప్రజల్లో తిరుగుతూ ఇంటిపేరు తెరమరుగు కాకుండా సూర్యప్రకాశ్ రెడ్డి ప్రయత్నించేవారు. కానీ 2024 ఎన్నికల నాటి నుంచి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఎందుకో మౌనంగా ఉండటంతో పాటు ఒక శాసనసభ నియోజకవర్గానికే పరిమితయ్యారు. ఒకప్పుడు కర్నూలు జిల్లాను శాసించిన కోట్ల కుటుంబం ఇప్పుడు కేవలం ఒక నియోజకవర్గానికే పరిమితమయింది. ఇక పార్టీలోనూ ఆయనకు పెద్దగా ప్రయారిటీ కనిపించకపోవడంతో తాను పార్టీ మారి తప్పు చేశానా? అన్న ఆలోచనలో పడిపోయారంటారు.కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి కుమారుడు. ఇప్పటికీ కోట్ల ఫ్యామిలీకి కర్నూలు జిల్లాలో మంచి పేరుంది. కర్నూలు పార్లమెంటు నియోజకవర్గం అంటే ఆయనకు ఎనలేని ప్రేమ. అక్కడి నుంచి గెలిచి కాంగ్రెస్ హయాంలో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కేంద్ర మంత్రి పదవి కూడా దక్కించుకోగలిగారు. మాజీ ముఖ్యమంత్రి కుమారుడిగానే కాకుండా తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి టీడీపీలో చేరిపోయారు. ఎన్నో ఆశలు పెట్టుకుని పార్టీలో చేరిన కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డికి తర్వాత జరుగుతున్న పరిణామాలు రాజకీయంగా నీరసం తెప్పించాయని చెప్పాలిడోన్ నియోజకవర్గం నుంచి కూటమి హవాలో గెలుపొందిన కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి తనకు మంత్రి పదవి దక్కుతుందని భావించినా అది జరగలేదు.దీంతో ఆయన సాధారణ ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి చాలా రోజుల తర్వాత శాసనసభకు పోటీ చేశారు. నిజానికి ఆయన కర్నూలు పార్లమెంటుకు పోటీ చేయాలని ఉన్నా చంద్రబాబు డోన్ టిక్కెట్ ఇవ్వడంతో తప్పని సరి పరిస్థితుల్లో ఆయన శాసనసభకు పోటీ చేయాల్సి వచ్చింది. ఆయన ఎన్నికల వేళ నేరుగా కూడా ప్రజలతో చెప్పారు. తాను కర్నూలు పార్లమెంటుకు పోటీ చేయాల్సి ఉందని, అయితే అనివార్య కారణాలతో పోటీ చేయలేకపోయానని కన్నీటి పర్యతంతమయ్యారు. నిజానికి కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి ఎప్పుడూ శాసనసభ వైపు చూడలేదు. ఢిల్లీ వైపు ఆయన చూపు ఉంటుంది. పార్లమెంటు సభ్యుడిగా ఉంటే ఆ గౌరవం వేరు అని ఆయన భావిస్తారు. కుటుంబానికి ఉన్న ప్రతిష్టతో పాటు గౌరవం కూడా నిలబడుతుందని ఆయన అనుకుంటారు.కర్నూలు జిల్లా నుంచి టీజీ భరత్, బీసీ జనార్ధన్ రెడ్డిలు మంత్రులుగా ఎంపిక చే?సుకోవడంతో కోట్ల సాధారణ ఎమ్మెల్యేగానే మిగిలిపోయారు. కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తే కేఈ కుటుంబానికి కూడా ఇవ్వాల్సి ఉంటుంది. ఎందుకంటే రెండు కుటుంబాలకు రాజకీయ వైరం ఈ నాటిది కాదు. అందుకే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిని చంద్రబాబు పక్కన పెట్టారన్న వాదనల్లో కూడా నిజముంది. పార్టీ కార్యక్రమాలకు కూడా ఆయన పెద్దగా హాజరు కావడం లేదు అని చెబుతున్నారు. డోన్ లో అప్పుడప్పుడు పర్యటిస్తూ తాను ఎమ్మెల్యే అనేకంటే మాజీ ఎంపీగానే ఆయన చెలామణి అవుతూ తిరుగుతున్నారని పార్టీ వర్గాలే చెబుతున్నాయి. మొత్తం మీద కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి మాత్రం ఏం చేయలేని పరిస్థితుల్లో మౌనంగానే ఉంటూ ఈ నాలుగేళ్లు గడిస్తే చాలు అని అనుకుంటున్నారట.

## అర్జీ.1 ఏరియాలో " మెగా జాబ్ మేళా"

గోదావరి ఖని:గోదావరిఖని మరియు పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశములు కల్పించుటకు తెలంగాణా రాష్ట్ర డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం - సింగరేణి సిఎం.డి ఎన్. బలరాం ఐ ఆర్ ఎస్ సూచనల మేరకు రామగుండం ఏరియా1లో తేది.18.05.2025, ఆదివారం రోజున "మెగా జాబ్ మేళా" నిర్వహణ కొరకు అర్జి.1 జియం శ్రీ లలిత్ కుమార్ గారి సారధ్యంలో అధికారుల బృందం కమ్యూనిటి హాలు మరియు జవహార్ లాల నెహ్రు స్టేడియం నందు స్థల పరిశీలన చేసి బస్టాండ్ కు మరియు మెయిన్ రోడ్ కు దగ్గర ఉన్నందున కమ్యూనిటీ హాల్ ను ఎంపిక చేయడం జరిగినది . ఈ మెగా జాబ్ మేళా తేదీ 18.05.2025 రోజున గోదావరిఖని కమ్యూనిటీ హాల్ నందు పెద్ద ఎత్తున నిర్వహించుటకు తగిన ఏర్పాట్లు చేయాలనీ ఇందులో 100 కంపెనీలు రానున్నాయని ఈ మెగా జాబ్ మేళాలో రామగుండం 1,2,3 ఏరియాలు మరియు పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుండి సుమారు 10 వేల మంది నిరుద్యోగ యువతి యువకులు పాల్గొంటారని వారికి సరిపడు షామియానాలు, చల్లదనం కొరకు డెస్క్ కౌంటర్లు, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, ఇంటర్వ్యూల కొరకు ప్రత్యేక సేల్స్ వచ్చే కంపెనీల వారికి ప్రత్యేక వసతి, తెలంగాణ రాష్ట్ర మంత్రులు, అత్యున్నత అధికారులకు సరిపడు స్టేజి ఏర్పాట్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## సామినేని సైలెంట్ అయిపోయారే...

విజయవాడ, మే 14, కాంగ్రెస్ లోనూ, వైసీపీలోనూ ఒక వెలుగు వెలిగిన మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను ఇప్పుడు వెదికినా కనిపించడం లేదు. రాజకీయంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారో? లేక తనకు ఇక పొలిటికల్ గా కష్టమని భావిస్తున్నారో తెలియదు కానీ దూరంగా ఉన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గం అంటే సామినేని ఉదయభాను అందరికీ గుర్తుకు వస్తారు. కృష్ణా జిల్లాలో కాపు సామాజికవర్గం నేతగా ఎంతో పాపులర్. వైఎస్ రాజశేఖర్ రెడ్డి భాను లో ఉన్న ఫైర్ ను చూసి టిక్కెట్ వచ్చేలా చేశారు. దీంతో ఆయన జగ్గయ్య పేట ఎమ్మెల్యే అయి కూర్చున్నారు. అప్పటి నుంచి కాంగ్రెస్, వైసీపీలో ఒకసారి ఓడినా, మరొకసారి గెలుస్తూ తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు.అయితే 2019లో గెలిచిన తర్వాత మంత్రి పదవి వస్తుందని ఆశించినా సామినేని ఉదయభాను కు జగన్ కేబినెట్ లో స్థానం దక్కలేదు. రెండుదఫాలుగా కూడా జగన్ ఆయన పక్కన పెట్టారు. తాను నమ్ముకుని వైసీపీలో ఉంటే కనీసం జగన్ తనను పట్టించుకోకపోవడంపై సామినేని ఉదయభాను కొంత రగిలిపోతూనే ఉన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి తర్వాత సామినేని ఉదయభానులో కొంత ఆలోచన బయలుదేరింది. వైసీపీలో ఉంటే తనకు పొలిటికల్ కెరీర్ ఉండదని భావించి జనసేన పార్టీని ఎంచుకున్నారు. జనసేనపార్టీలో చేరినప్పటికీ సామినేని ఉదయ భాను అక్కడ ఇమడ లేకపోతున్నారు. ఎందుకంటే 2024లో జగ్గయ్యపేట నియోజకవర్గంలో టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా శ్రీరాం తాతయ్య గెలుపొందారు.శ్రీరాం తాతయ్య తన పార్టీకి సంబంధించిన వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు. అంతేకాదు వైసీపీ నుంచి వచ్చి జనసేనలో చేరిన వారిని కూడా పక్కన పెడుతున్నారు.2004లో జగ్గయ్యపేట నియోజకవర్గం నుంచి గెలిచిన సామినేని ఉదయ భాను 2009, 2014 ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2019 లో గెలిచినా ఫలితం లేకుండా పోయింది. ఏ పదవులు లేకుండానే ఐదేళ్లు గడిచిపోయాయి. ఇక జనసేనలో చేరిన తర్వాత కూడా సామినేని ఉదయ భాను సంతృప్తికరంగా లేరని తెలుస్తుంది. పార్టీలో చేరిన రోజు తప్పించి తర్వాత జనసేన కేంద్ర కార్యాలయానికి వచ్చిన సంఘటనలు కూడా అరుదు అని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీకి కాదని జనసేనకు కూడా టిక్కెట్ ఇచ్చే అవకాశం లేదన్నది సామినేని ఉదయ భానుకు అర్ధమయిందంటున్నారు.తనకు ఇక మళ్లీ వైసీపీకి వెళ్లడమే మంచిదన్న సూచనలు కార్యకర్తలు, నేతలు నుంచి అందుతున్నాయి. దీంతో ససామినేని ఉదయ భాను పునరాలోచనలో పడ్డారని చెబుతున్నారు. అయితే ఒకసారి పార్టీని వీడి వచ్చిన తర్వాత తిరిగి చేరడంపై ఆయన ఆలోచనలు సాగుతున్నాయట. ఒకవేళ తిరిగి వైసీపీలోకి వెళ్లినా గతంలో మాదిరిగా ప్రాధాన్యత లభిస్తుందన్న గ్యారంటీ లేదు. అలాగని జనసేనలో ఉంటే పూర్తిగా పొలిటికల్ కెరీర్ క్లోజ్ చేసుకున్నట్లే అవుతుంది. అందుకే ఇప్పుడు సామినేని ఉదయ భాను అడ్డరోడ్డులో అదను కోసం వేచి ఉండటం తప్ప వేరే దారిలేదంటున్నారు. మొత్తం మీద ఒక సీనియర్ నేత పార్టీ మారినా ఫలితం లేకపోవడంతో రాజకీయంగా ఇబ్బందులు పడుతున్నారు.

## వైజాగ్ లో గాజు వంతెన

విశాఖపట్టణం, మే 14, విశాఖపట్నం పర్యాటక రంగానికి మరింత ఊతమిచ్చేలా కైలాసగిరి వద్ద దేశంలోనే అతి పొడవైన గాజు వంతెన నిర్మాణం దాదాపు పూర్తయింది. 50 మీటర్ల పొడవుతో నిర్మితమవుతున్న ఈ కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెన పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది. దీనితో పాటు జిప్-లైన్‌లు, స్కై-సైక్లింగ్ ట్రాక్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ వంతెన పూర్తయితే, ప్రస్తుతం కేరళలోని వాగమోన్ గ్లాస్ బ్రిడ్జి రికార్డును కైలాసగిరి గాజు వంతెన బద్దలు కొడుతుంది.ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగం అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది. ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతాలను టూరిస్ట్ స్పాట్‌లుగా అభివృద్ధి చేసి ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉంది. ఈ క్రమంలోనే సముద్ర తీర ప్రాంతం వెంబడి అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ఏపీలో బెస్ట్ టూరిస్ట్ స్పాట్ ఏంటంటే ప్రతి ఒక్కరూ ఠక్కున చెప్పేమాట .. విశాఖపట్నం. సాగర హోరు.. అలల జోరు.. ప్రకృతి అందాలతో వైజాగ్ పర్యాటకులను కట్టిపడేస్తూ ఉంటుంది. పోర్టు నుంచి మ్యూజియం వరకూ.. సింహాచలం దేవస్థానం, బీచ్‌లు, కైలాసగిరి ఇలా ఒక్కటేమిటి ఎన్నో అందాలు విశాఖ సొంతం. అలాంటి విశాఖ సిగలో మరో మణిహారం చేరనుంది.విశాఖపట్నంలో భారతదేశంలోనే అత్యంత పొడవైన గాజు వంతెన నిర్మితమవుతోంది. నిర్మాణం కూడా దాదాపుగా పూర్తి కావొచ్చింది. విశాఖపట్నంలో పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించడంలో భాగంగా భారతదేశంలోనే అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెనను నిర్మిస్తున్నారు. 50 మీటర్ల పొడవు ఉండే ఈ గాజు వంతెనను విశాఖపట్నం కైలాసగిరి వద్ద టైటానిక్ వ్యూపాయింట్‌కు దగ్గరగా ఏర్పాటు చేస్తున్నారు. సముద్రపు అందాలు, ప్రకృతి సౌందర్యాలను ఆకాశం నుంచి వీక్షించేలా.. సాహస ప్రియులకు, ప్రకృతి ప్రేమికులకు ఈ గ్లాస్ స్కైవాక్ మరపురాని అనుభవాన్ని అందించనుంది.ఈ ప్రాజెక్టు కోసం సుమారుగా 6 కోట్లు ఖర్చవుతుందని అంచనా. 2024 నవంబర్‌లో గాజు వంతెన నిర్మాణం ప్రారంభమైంది. ప్రస్తుతం నిర్మాణ పనులు పూర్తి కావొచ్చాయి. ఈ గాజు వంతెన నిర్మాణం పూర్తి అయితే భారతదేశంలోనే అతి పొడవైన కాంటిలివర్ గ్లాస్ స్కైవాక్ వంతెనగా విశాఖ గాజు వంతెన నిలవనుంది. ఓవైపు సముద్రం, మరోవైపు కొండల అద్భుతమైన దృశ్యాలతో, నేల నుంచి ఎత్తులో నడుస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించవచ్చు. ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంలో దీనిని నిర్మిస్తున్నారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీతో పాటు ప్రైవేట్ సంస్థలు ఈ గాజు వంతెన నిర్మాణంలో పాలుపంచుకుంటున్నాయి.ఒకేసారి 40 మంది వరకూ దీనిపై నిల్చునేలా ఈ గాజు వంతెన నిర్మిస్తున్నారు. స్కైవాక్‌తో పాటు, రెండు జిప్-లైన్‌లు, స్కై-సైక్లింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కొక్కటి 150 మీటర్లు విస్తరించి ఉన్నాయి. ప్రస్తుతం కేరళలోని వాగమోన్ గ్లాస్ బ్రిడ్జి భారతదేశంలోనే అత్యంత పొడవైన గాజు వంతెనగా పేరొందింది. ఇది 40 మీటర్ల పొడవు ఉంటుంది. కైలాసగిరి స్కైవాక్ నిర్మాణం పూర్తి అయితే ఆ రికార్డును విశాఖపట్నం స్కైవాక్ బద్ధలు కొట్టనుంది.

## సైలెంట్ గా మారిపోయిన నందిగం



గుంటూరు, మే 14, మాజీ పార్లమెంటు సభ్యుడు నందిగం సురేష్ ఒక్క కేసుతో ఒక పెదవులకు తాళం వేసుకున్నట్లుంది. అధికారంలో లేనప్పుడు అంటే 2019 నుంచి 2024 వరకూ ఒక వెలుగు వెలిగిన నందిగం సురేష్ ఇప్పుడు పార్టీ నేతలకు కూడా దొరకడం లేదు. జగన్ బెంగళూరు నుంచి తాడేపల్లికి వచ్చినప్పుడు అలా హాజరు వేయించుకోవడం మినహా ఆయన పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. నందిగం సురేష్ పై వరస కేసులు నమోదయ్యాయి. హత్య కేసుతో పాటు మరికొన్ని కేసులు నందిగం సురేష్ మెడకు చుట్టుకున్నాయి. దీంతో కొన్ని నెలల పాటు జైలు ఊచలను లెక్కపెట్టాల్సి వచ్చింది. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత నందిగం సురేష్ మాత్రం మౌనంగానే ఉంటున్నారు.రాజధాని అమరావతి ప్రాంతంలో ఉండే ఈ యువనాయకుడు తొలిసారి బాపట్ల నియోజవర్గం నుంచి పోటీ చేసి పార్లమెంటులోకి అడుగుపెట్టాడు. చిన్నవయసులో పార్లమెంటు లోకి కాలు పెట్టడం అంటే ఎవరికీ రాని ఛాన్స్ జగన్ నందిగం సురేష్ కు ఇచ్చారు. 2019 ఎన్నికలకు ముందు వరకూ నందిగం సురేష్ అంటే ఎవరో పెద్దగా తెలియదు. రాజధాని అమరావతి ప్రాంతంలో పంటపొలాలు దగ్ధం అయిన కేసులో నందిగం సురేష్ వెలుగులోకి వచ్చారు. రాజధాని ప్రాంతానికి చెందిన నందిగం సురేష్ కు జగన్ బాపట్ల పార్లమెంటు స్థానం టిక్కెట్ ఇచ్చారు. అనూహ్యంగా గెలుపొందిన సురేష్ తర్వాత పార్టీలో కీలకంగా మారాడు. చంద్రబాబుపైనా, లోకేశ్ పైనా మీడియా డిస్కషన్స్ లో విమర్శలు చేసి మరింత పాపులారిటీ సంపాదించుకున్నారు.బాపట్ల నియోజకవర్గం ఎంపీగా ఉన్న జగన్ కు అత్యంత ఇష్టమైన నేతగా ముద్రడపడ్డారు నందిగం సురేష్. చివరకు టిక్కెట్ల విషయంలో అభ్యర్థుల ప్రకటన కూడా నందిగం సురేష్ చేత జగన్ చేయించారు. జగన్ అంటే ప్రాణం ఇచ్చేందుకైనా సిద్ధమని అనేక సార్లు కామెంట్స్ చేసిన నందిగం సురేష్ మరోసారి బాపట్ల ఎంపీగా పోటీ చేసి 2024 ఎన్నికలలో దారుణ ఓటమిని చవి చూశారు. దీనికితోడు గతంలో తాను చేసిన విమర్శలతో పాటు పలు కేసుల్లో నిందితుడిగా భావించి కూటమి ప్రభుత్వం నందిగం సురేష్ ను అరెస్ట్ చేయించింది. నెలల పాటు జైల్లో ఉండటంతో నందిగంలో ఫైర్ చల్లబడిందని అంటున్నారు. నాలుగేళ్ల పాటు మౌనంగానే ఉండటం మంచిదన్న భావనలో ఉన్నారు.నందిగం సురేష్ గతంలో ఎప్పుడూ ఇలా సైలెంట్ గా లేరు. కనీసం తాను ప్రాతినిధ్యం వహించిన బాపట్ల పార్లమెంటు నియోజకవర్గం వైపు కూడా కన్నెత్తి చూడటం లేదు. రాజధాని ప్రాంతంలో ఉన్న తన ఇంటికే ఆయన పరిమితమయ్యారు. జగన్ తాడేపల్లికి వచ్చినప్పుడు కలవడం మినహా పెద్దగా యాక్టివ్ గా లేరని, హైదరాబాద్ టు అమరావతి ఎక్కువగా తిరుగుతున్నారని అంటున్నారు. అలాగే కూటమి ప్రభుత్వంపై విమర్శల జోరు కూడా నందిగం సురేష్ తగ్గించారు. ఎందుకంటే మళ్లీ జైలు ఊచలు పిలుస్తాయేమోనన్నభయం ఆయనను వెంటాడుతుందని అంటున్నారు. అందుకే నందిగం సురేష్ లో నాటి ఫైర్ ఏదంటూ కొందరు వైసీపీ నేతలే ప్రశ్నిస్తున్నారు. రాజకీయాలకు దూరంగా ఉండటమేంటని నిలదీస్తున్నారు.

## నేడు భారత స్వాతంత్రోద్యమ విప్లవ వీరుడు సుఖ్ దేవ్ జయంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారత స్వాతంత్రోద్యమ విప్లవ వీరుడు

సుఖ్ దేవ్ థాపర్ లూధియానాలో 15 మే 1907 జన్మించారు. ఈయన భారత స్వాతంత్ర్య సమర, ఉద్యమకారుడు. ఇతను భగత్ సింగ్, రాజ్‌గురు ల సహచరునిగా ప్రసిద్ధి. 1928 లాలా లజపతి రాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ ప్రభుత్వం పై పగతీర్చుకోవడానికి, ఫిరోజ్ పూర్ లో బ్రిటిష్ పోలీసు అధికారి "జె.పి. సాండర్స్'' ను హతమార్చినందులకు గాను మార్చి 23 1931 న అతి చిన్న వయసులో ఉరితీయబడ్డాడు. భగత్ సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ఈ ముగ్గురు విప్లవకారులను 1931 మార్చి 23న లాహోరు సెంట్రల్ జైలులో సాయంకాలం



గం. 7.33 ని.లకు సమయానికి ఉరి తీశారు. అప్పటి నిబంధనల ప్రకారం ఆ సమయంలో ఉరిశిక్ష అమలు జరపడం జరిగేది కాదు. వారి మృత దేహాలను రహస్యంగా, జైలు వెనుక గోడలు పగులగొట్టి తీసికొని వెళ్ళి సట్లెజ్ నది తీరాన హుస్సేన్‌వాలా అనే ఊరిలో దహనం చేసేవారు. మృత దేహాలను చూసిన ప్రజలలో అలజడిని ఎదుర్కోకుండా ఇలా చేశారు.

## బదిలీపై వెళుతున్న అధికారికి ఘన సన్మానం

కమాన్ పూర్ ,సింగరేణి సంస్థ ఆర్జీ టు పరిధిలోనివకీల్ పల్లి గనిలో గ్రూప్ ఇంజనీర్ గా విధులు నిర్వహించి బదిలీపై కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ కు వెళుతున్న చంద్రశేఖర్ ని వకీల్ పల్లి గని మేనేజర్ రవి కిరణ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మరియు ఇతర అధికారులు, ఉద్యోగులు అన్ని యూనియన్ల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు ఉద్యోగులు వారితో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి, డివైపిఎం శ్యాంప్రసాద్ అన్ని యూనియన్ల నాయకులు, వకీల్ పల్లి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# స్పోర్ట్స్ న్యూస్

# ఈ నెల 17 నుంచి ఐపీఎల్.. బీసీసీఐకి కీలక రిక్వెస్ట్ చేసిన సునీల్ గవాస్కర్..



ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 మళ్లీ మొదలు కానున్నది. పాకిస్తాన్-భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో బీసీసీఐ ఐపీఎల్‌ను నిరవధికంగా వాయిదా వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం పరిస్థితులు చక్కబడడంతో ఐపీఎల్ మిగతా మ్యాచులను నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నెల 17 నుంచి మిగతా మ్యాచులు జరుగనున్నాయి. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ? కోల్‌కతా నైట్‌రైడర్స్ మ్యాచ్‌తో ఐపీఎల్ పునః ప్రారంభం కానున్నది. ఈ క్రమంలో ఐపీఎల్‌ని సాధారణంగానే నిర్వహించాలని బీసీసీఐకి టీమిండియా దిగ్గజ బ్యాట్స్‌మెన్ సునీల్ గవాస్కర్ విజ్ఞప్తి చేశారు. ఇటీవల చాలామంది తమ ప్రియమైన వారిని కోల్పోయారని.. మ్యాచుల సమయంలో స్టేడియంలో మ్యూజిక్, డీజేని ప్లే చేయొద్దని రిక్వెస్ట్ చేశారు. మెగా ఈవెంట్‌లో ఇప్పటి వరకు దాదాపు 60 మ్యాచులు ఆడామని.. ఇంకా 15-16 మ్యాచులు మిగిలి ఉన్నాయనుకుంటున్నానన్నారు. పెహల్గాం ఘటనతో పాటు సరిహద్దుల్లో పాకిస్తాన్ సైన్యం జరిపిన కాల్పుల్లో పలువురు ప్రాణాలు కోల్పోయిన విసయం తెలిసిందే. ఈ క్రమంలో మ్యాచ్ సమయంలో మ్యూజిక్, డీజేనీ ఉపయోగించకూడదని ఆశిస్తున్నానన్నారు. తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబాల భావాలను గౌరవించడం అవసరమని గవాస్కర్ పేర్కొన్నారు. మ్యాచ్ సమయంలో చీర్‌లీడర్స్ ఉండకూడదన్నారు. తమవారిని కోల్పోయిన కుటుంబాల భావాలను మనం గౌరవించగలిగేలా క్రికెట్ మాత్రమే ఆడాలన్నారు. భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్‌ను బీసీసీఐ వారం రోజుల పాటు వాయిదా వేసింది. అంతకు ముందురోజు ధర్మశాలలో పంజాబ్ కింగ్స్-ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరిగిన మ్యాచ్ సైతం రద్దయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ఐపీఎల్‌లో 57 మ్యాచులు జరిగాయి. ఫైనల్‌తో సహా 17 మ్యాచుల కోసం బీసీసీఐ సవరించిన షెడ్యూల్‌ని ప్రకటించింది. రద్దయిన పంజాబ్-ఢిల్లీ మ్యాచ్ మళ్లీ నిర్వహించనున్నారు. రెండుజట్ల మధ్య మ్యాచ్ మే 24న జైపూర్‌లో జరుగనున్నది. వాస్తవానికి మొదట ప్రకటించిన షెడ్యూల్ మే 25న జరగాల్సి ఉండగా.. ప్రస్తుతం సవరించిన షెడ్యూల్ మేరకు మే 3న జరుగనున్నది.

# మా భవిష్యత్‌ని నాశనం చేస్తున్నారు.. రిటైర్మెంట్ వార్తలపై మండిపడ్డ మహ్మద్ షమీ..!

వచ్చే నెలలో భారత జట్టు ఇంగ్లాండ్‌లో పర్యటించనున్నది. ఈ పర్యటనలో భారత జట్టు ఐదు మ్యాచుల టెస్ట్ సిరీస్ ఆడనున్నది. ఈ కీలక పర్యటన ముందు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇద్దరూ రిటైర్మెంట్ ప్రకటించి అందరినీ షాక్‌కు గురి చేశారు. వీరిద్దరి తర్వాత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ సైతం రిటైర్మెంట్ ప్రకటించబోతున్నట్లుగా పలు వైబ్‌సైట్స్ వార్త కథనాలను ప్రచురించాయి. ఆ వార్తలపై మహ్మద్ షమీ తీవ్రంగా స్పందించాడు. తమ భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారంటూ మండిపడ్డాడు. అయితే, రోహిత్, విరాట్ కోహ్లీ బాటలోనే ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ సైతం టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించబోతున్నట్లుగా ఓ వెబ్‌సైట్ కథనం ప్రచురించింది. దీనిపై సోషల్ మీడియా వేదికగా మహ్మద్ షమీ స్పందించాడు. తప్పుడు వార్తలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూనే స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చాడు. వెబ్‌సైట్ ప్రచురించిన వార్తకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను షేర్ చేస్తూ.. 'చాలా బాగుంది మహరాజ్. మీరు మీ ఉద్యోగానికి పలికేందుకు రోజులు లెక్కబెట్టుకోండి. తర్వాత నా రిటైర్మెంట్ గురించి మాట్లాడుకోవచ్చు. మీ లాంటి వ్యక్తులు మా భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ఆటగాళ్ల భవిష్యత్తు గురించి ఒక్కసారైనా మంచిగా చెప్పాలి. ఈ రోజు ఇది చాలా చెత్త కథనం. ఏమనుకోకండి సారీ' అంటూ స్పందించాడు. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నది. పలువురు షమీకి మద్దతు తెలిపారు. ఫేక్ న్యూస్ రాసే వారికి సరైన రీతిలోనే సమాధానం ఇచ్చావంటూ అభినందించారు. ఇదిలా ఉండగా.. షమీ ప్రస్తుతం ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆడుతున్నాడు. ఐపీఎల్ జూన్ 3న ముగియనున్నది. ఆ తర్వాత భారత జట్టు ఇంగ్లాండ్‌లో ఐదు టెస్టుల సిరీస్ ఆడుతుంది. ఈ సిరీస్ కోసం బీసీసీఐ త్వరలోనే జట్టును ప్రకటించబోతున్నది. అలాగే, టెస్టు జట్టుకు కెప్టెన్‌ను ప్రకటించనున్నది. శుభ్‌మాన్ గిల్, జస్ప్రీత్



బుమ్రా పేర్లు వినిపిస్తున్నాయి. ఈ పర్యటనకు సీనియర్ బౌలర్ అయిన మహమ్మద్ షమీని ఎంపిక చేస్తారా? లేదా? చూడాల్సిందే. 34 ఏళ్ల మహమ్మద్ షమీ 64 టెస్ట్ మ్యాచ్‌ల్లో 122 ఇన్నింగ్స్‌లలో 229 వికెట్లు పడగొట్టాడు. ఈ ఫార్మాట్‌లో షమీ ఆరు సార్లు ఐదు వికెట్లు పడగొట్టాడు. 2013లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన షమీ.. భారతదేశం తరపున 108 వన్డేల్లో 206 వికెట్లు, 25 టీ20 మ్యాచ్‌లలో 27 వికెట్లు పడగొట్టాడు. అయితే, షమీ ఇటీవల ఫిట్‌నెస్ సమస్యలతో ఇబ్బందిపడుతున్నాడు. గాయం కారణంగా వన్డే ప్రపంచకప్ తర్వాత చాలా రోజుల తర్వాత క్రికెట్‌కు దూరమయ్యాడు. ఈ ఏడాది జరిగిన చాంపియన్స్ ట్రోఫీకి ముందు మళ్లీ జాతీయ జట్టులో చేరాడు. ఐపీఎల్‌లో ప్రస్తుతం ఎస్ఆర్‌హెచ్ తరఫున ఆడుతున్నాడు. ఫామ్ లేమితో ఇబ్బందిపడుతున్నాడు. షమీ ఫామ్‌లోకి రావాలని అభిమానులు కోరుకుంటున్నారు

# గిల్ వర్సెస్ పంత్.. ఇద్దరిలో అత్యంత ధనవంతుడు ఎవరు?

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్ కావడంతో టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను నియమిస్తారని వార్తలు వస్తున్నాయి. మరోవైపు రిషబ్ పంత్ జట్టులో ఉండటంతో శుభ్‌మన్ గిల్‌కు అవకాశం ఉండకపోవచ్చని కూడా ఊహాగానాలు వస్తున్నాయి. ఈ పరిస్థితిలో శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్‌లలో ఎవరు ఎక్కువ ప్రజాదరణ పొందిన క్రికెటర్, ఎవరి బ్రాండ్ విలువ ఎక్కువ అనేది తెలుసుకుందాం. భారత క్రికెట్ జట్టులో 25



ఏళ్ల యువ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ మైదానంలోనే కాకుండా.. ప్రపంచంలో కూడా తన విలువను పెంచుకుంటున్నాడు. 2024లో శుభ్‌మన్ గిల్ నికర విలువ దాదాపు రూ.34 కోట్లు. భారత్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన యువ ఆటగాళ్లలో ఒకరైన శుభ్‌మన్ గిల్‌ను ఐపీఎల్ 2025 సీజన్‌లో దాదాపు రూ.34 కోట్లు. భారత్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన యువ ఆటగాళ్లలో ఒకరైన శుభ్‌మన్ గిల్‌ను ఐపీఎల్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ రూ.16.50 కోట్లకు నిలుపుకుంది. ఇంకా శుభ్‌మన్ గిల్ బీసీసీఐ 2024-25 కేంద్ర ఒప్పందంలో ఏ గ్రేడే కేటగిరీలో చేర్చబడ్డాడు. శుభ్‌మన్ గిల్ సంవత్సరానికి రూ.5 కోట్ల జీతం పొందుతాడు. అంతే కాకుండా శుభ్‌మన్ గిల్ నైక్, జేబీఎల్, జిల్లెట్, కోకా-కోలా, బీట్స్ బైద్రా, ఎంఆర్ఎఫ్, సియేట్, కాసియో, టాటా క్యాపిటల్, మై 11 సర్కిల్ వంటి 10కి పైగా బ్రాండ్లతో ఒప్పంగాలు కుదుర్చుకుంది. శుభ్‌మన్ గిల్ ప్రతి కాంట్రాక్టుకు రూ.50-60 లక్షలు పొందనున్నాడు. ఎంఆర్ఎఫ్ ఒప్పందం ద్వారా సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, బ్రియాన్ లారా వంటి ప్రపంచ స్థాయి ఆటగాళ్లతో చేరాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో 11 మిలియన్లకు పైగా ఫాలోవర్లను కలిగి ఉన్న శుభ్‌మన్ గిల్, పంజాబ్‌లో విలాసవంతమైన ఇల్లు, రేంజ్ రోవర్‌తో సహా అనేక రకాల వాహనాలతో విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడు. మరోవైపు మరో భారత బ్యాటర్ రిషబ్ పంత్ రూ.100 కోట్ల నికర ఆస్తులతో అత్యంత ధనిక యువ క్రికెటర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2025 వేలంలో లక్నో సూపర్ జెయింట్స్ రిషబ్ పంత్‌ను రూ.27 కోట్లకు కొనుగోలు చేసింది. దీంతో రిషబ్ పంత్ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పారితోషికం పొందిన ఆటగాడిగా నిలిచాడు. బీసీసీఐ 2024-25 కాంట్రాక్టులో ఏ గ్రేడ్‌కు పదోన్నతి పొందిన రిషబ్ పంత్ వార్షిక జీతం రూ.5 కోట్లు పొందుతాడు. ఇది కాకుండా వారు టెస్ట్ మ్యాచ్‌కు రూ.15 లక్షలు, వన్డే మ్యాచ్‌కు రూ.6 లక్షలు, టీ20 మ్యాచ్‌కు రూ.3లక్షల చొప్పున విడిగా జీతాలు కూడా పొందుతారు.


# నాలుగు నెలల్లోనే గుడ్‌న్యూస్..

## తండ్రి కాబోతున్న చెస్ దిగ్గజం..!



చెస్ దిగ్గజం మాగ్నస్ కార్ల్‌సన్ తండ్రి కాబోతున్నాడు. కార్ల్‌సన్ భార్య ఎల్లా విక్టోరియా మలొనే త్వరలోనే మొదటి బిడ్డకు జన్మనివ్వనుంది. ఈ విషయాన్ని కార్ల్‌సన్ బుధవారం అభిమానులతో పంచుకున్నాడు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా అతడు బేబీ బంప్‌తో ఉన్న తన భార్య ఫొటోలను పోస్ట్ చేశాడు. 'గర్భవతి అయిన నా అందమైన భార్య' అంటూ ఆ ఫొటోలకు క్యాప్షన్ రాశాడు కార్ల్‌సన్. ఈ పోస్ట్ చూసిన చెస్ క్రీడాకారులు, అభిమానులు కార్ల్‌సన్ దంపతులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. పుట్టబోయే బిడ్డ గురించి ఎన్నో కలలు కంటున్నామని కార్ల్‌సన్ భార్య ఎల్లా చెబుతోంది. 'మా ఆయన చెస్ షెడ్యూల్‌తో బిజీగా ఉండవచ్చు. మేము ఇటు పిల్లలను, అటు వృత్తిని ఎలా సమన్వయం చేసుకుంటామో నాకు తెలియడం లేదు. అయితే.. సంతానం కలగాలని మేమిద్దరం కోరుకుంటున్నాం. కార్ల్‌సన్ చదరంగం ఆటతో తీరిక లేకుండా ఉండచవ్చు. కానీ, అతడు గొప్ప తండ్రి అవుతాడనే నమ్మకం నాకుంది' అని ఎల్లా వెల్లడించింది. కొన్నాళ్లుగా ప్రేమించుకున్న కార్ల్‌సన్, ఎల్లా ఈ ఏడాది జనవరి 4వ తేదీన పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం కార్ల్‌సన్ ఆన్‌లైన్ చెస్ పోటీలకు సిద్ధమవుతున్నాడు. మే 18 నుంచి 23 వరకూ జరుగబోయే చెస్.కామ్ క్లాసిక్ (అష్ట్రవబబ.అనీఎ అశ్రీజీబబతిఇ)లో అతడు బరిలోకి దిగున్నాడు. ఆ తర్వాత స్వదేశం తరపున కీలకమైన టోర్నీలో ఆడనున్నాడు కార్ల్‌సన్. మే 26 నుంచి జూన్ 6 వరకూ నార్వే చెస్ టోర్నమెంట్ (ఔనీతీలిజీఎ అష్ట్రవబబ ూనీబీతినిజీఎవనిబి)లో పాల్గొననున్నాడు. సమకాలీన ఆటగాళ్లలో లెజెండ్ అనిపించుకుంటున్న కార్ల్‌సన్ ఇప్పటివరకూ పలు ఫార్మాట్లలో 17 వరల్డ్ ఛాంపియన్‌షిప్ టైటిళ్లు సాధించాడు.

# ఇంగ్లండ్ పర్యటనకు స్వింగ్ సింగ్.. గంభీర్ నిర్ణయం!



ఐపీఎల్ 2025 సీజన్ ముగిసిన వెంటనే టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్ కోసం ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ సిరీస్‌తోనే డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు టీమిండియాకు అత్యంత కీలకంగా మారింది. న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో ఘోర పరాజయాలు ఎదుర్కొన్న టీమిండియాకు ఈ సిరీస్ గెలవడం తప్పనిసరి. అంతేకాకుండా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించడంతో.. ఈ సిరీస్‌పై అందరి దృష్టి నెలకొంది. గత ఇంగ్లండ్ పర్యటనను టీమిండియా డ్రా చేసుకుంది. 2007లో చివరిసారిగా ఇంగ్లండ్ గడ్డపై టీమిండియా విజయం సాధించింది. ఆ తర్వాత విజయానికి దగ్గరగా వచ్చినా చివర్లో చేజార్చుకుంది. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా అన్ని విభాగాల్లో విఫలమైంది. బుమ్రా మినహా మరే బౌలర్ రాణించలేకపోయాడు. బుమ్రాకు అండగా రాణించాల్సిన సిరాజ్, ఆకాశ్ దీప్ తేలిపోయారు. ఈ క్రమంలోనే టీమిండియా ఫాస్ట్ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయడంపై గంభీర్ ఫోకస్ పెట్టాడు. బంతిని స్వింగ్ చేయగల అర్ష్‌దీప్ సింగ్‌ను టెస్ట్ టీమ్‌లోకి తీసుకోవాలని భావిస్తున్నాడట. ఇటీవల ధర్మశాల వేదికగా జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో అర్ష్‌దీప్ సింగ్ తన స్వింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఇంగ్లండ్ కండిషన్స్ అతని బౌలింగ్‌కు సరిగ్గా సరిపోతాయని గంభీర్ భావిస్తున్నాడు. లెఫ్టార్మ్ పేసర్ బౌలర్ కావడం కూడా అతనికి కలిసొచ్చే అంశంగా మారింది. ఇప్పటి వరకు టీ20లకే పరిమితమైన అర్ష్‌దీప్ సింగ్.. 63 మ్యాచ్‌ల్లో 99 వికెట్లు తీసాడు. 9 వన్డేల్లో 14 వికెట్లు పడగొట్టాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా కొనసాగుతున్న అర్ష్‌దీప్ సింగ్.. ఇప్పటి వరకు టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేయలేదు. 21 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అర్ష్‌దీప్ సింగ్ 66 వికెట్లు పడగొట్టాడు. ఇంగ్లండ్‌లో కౌంటీ క్రికెట్ ఆడిన అనుభవం కూడా అతనికి ఉంది. మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణ, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీలతో పాటు అర్ష్‌దీప్ సింగ్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నాడు.

# టీమిండియా టెస్ట్ కెప్టెన్సీలో ట్విస్ట్!

రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత టీమిండియాలో కెప్టెన్సీ విషయంలో కొత్త చర్చ మొదలైంది. శుభ్‌మన్ గిల్‌ను భవిష్యత్ టెస్ట్ కెప్టెన్‌గా భావిస్తున్నారు. ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా కూడా టెస్ట్ కెప్టెన్సీకి పోటీదారుడిగా ఉన్నాడు. కానీ ఈ రేసులో బుమ్రా వెనుకబడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో చాలా మంది క్రికెట్ నిపుణులు బీసీసీఐ ఎంపిక ప్రక్రియపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రారంభించారు. రోహిత్ శర్మ స్థానంలో జస్ప్రీత్ బుమ్రా మంచి ఎంపిక అని రవిచంద్రన్ అశ్విన్, సునీల్ గవాస్కర్ విశ్వసిస్తున్నారు. తాజాగా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ కూడా అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీపై ప్రశ్నలు లేవనెత్తారు. బుమ్రా కెప్టెన్సీకి ఎంపిక కానప్పుడు ఆస్ట్రేలియా పర్యటనకు వైస్ కెప్టెన్‌గా ఎందుకు నియమించబడ్డాడనే దానిపై భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. మంజ్రేకర్ తన ఎక్స్ హ్యాండిల్‌లో పోస్ట్ చేస్తూ.. "టెస్ట్ కెప్టెన్‌గా బుమ్రా కాకుండా వేరే ఏదైనా ఎంపిక కోసం మనం చూస్తున్నామని తెలిసి నేను షాక్ అయ్యాను! బుమ్రా గాయాల గురించి ఆందోళన



చెందుతున్నారా? అప్పుడు మీ వైస్ కెప్టెన్‌ను జాగ్రత్తగా ఎంచుకోండి." అంటూ రాసుకొచ్చాడు. మూడేళ్ల క్రితం విరాట్ కోహ్లీ తర్వాత రోహిత్ శర్మ టెస్ట్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. రోహిత్ తర్వాత భవిష్యత్తులో ఈ బాధ్యతను చేపట్టగల ఆటగాళ్లలో బుమ్రా పేరు ఉంది. 2022లో ఇంగ్లాండ్‌తో జరిగిన బర్మింగ్‌హామ్ టెస్ట్‌కు బుమ్రాను కెప్టెన్‌గా నియమించారు.

# స్లిమ్ గా కావాలని చూస్తున్నారా? అయితే కొబ్బరినూనె మ్యాజిక్ ట్రై చెయ్యండి!



ఆరోగ్యంగా ఉండాలని ఎవరి కోరుకోరు? ఈ భూమి మీద ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్యంగాను, అందంగా ఉండాలని కోరుకుంటారు. అంతేకాదు నాజుగ్గా ఉండాలని కూడా కోరుకుంటారు. అటువంటివారు బరువు తగ్గడం కోసం ఎన్నెన్నో చేస్తూ ఉంటారు. జిమ్ కు వెళ్లడం, డైట్ ఫాలో అవ్వడం ఇలా ఎన్ని చేసినప్పటికీ మంచి ఫలితం రాదు అటువంటివారు కొబ్బరినూనె మీ శరీరంపైన బరువు తగ్గడం కోసం చేసే మ్యాజిక్ తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు. కొబ్బరినూనెలో ఫుల్ పోషకాలు కొబ్బరి నూనెలో చాలా పోషకాలు ఉంటాయి. కొబ్బరి నూనె శరీరానికి కావలసిన ఎన్నో మంచి గుణాలతో సమ్మిళితమై ఉంటుంది. కొబ్బరి నూనెలో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వు ఆమ్లాలు చాలా ఉంటాయి. ఇవి ఆహారంలో అదనపు కొలెస్ట్రాల్ ను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. సహజంగా కొబ్బరి నూనె జుట్టు ఆరోగ్యానికి మాత్రమే ఉపయోగిస్తారు కానీ వంటకు కొబ్బరి నూనెను ఉపయోగించడం ఎంతో మంచిది. బరువు తగ్గాలంటే కొబ్బరి నూనె ఇలా తీసుకోవాలి చాలా ఆరోగ్యకరమైన కొబ్బరి నూనె వినియోగం వల్ల బరువు బాగా తగ్గే అవకాశం ఉంటుంది. కొబ్బరి నూనెను పరగడుపున తీసుకుంటే నెలరోజుల్లో మీ శరీరంలో చాలా మంచి మార్పు వస్తుంది. కొబ్బరినూనె బొద్దు కొవ్వును తగ్గిస్తుందని చెప్తారు. బరువు తగ్గాలనుకునేవారు కొబ్బరినూనెను ఏ విధంగా తీసుకోవాలి అంటే ఖాళీ కడుపుతో ప్రతిరోజు ఒక టీ స్పూన్ కొబ్బరి నూనె తాగడం వల్ల జీవక్రియ మెరుగుపడుతుంది. కొబ్బరి నూనెతో చర్మం కాంతివంతం కొవ్వు త్వరగా తగ్గుతుంది. గోరువెచ్చని నీటిలో ఒక స్పూన్ కొబ్బరినూనె కలుపుకుని తాగినా మంచి ప్రయోజనం ఉంటుంది. దీనిని ప్రతిరోజు కచ్చితంగా పాటించటం వల్ల శరీరంలో పేరుకుపోయిన చెడు కొవ్వు నుండి విముక్తి లభిస్తుంది. ఒకే నెలలో మూడు కిలోల వరకు బరువు తగ్గడానికి అవకాశం ఉంటుంది. కొబ్బరినూనె మన చర్మాన్ని కాంతివంతం చేస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. కొబ్బరినూనె ఇలా తీసుకున్నా లాభమే మనం తినే ఆహారంలో ఉండే చెడు కొవ్వులు మన శరీరంలో పేరుకుపోయి బరువు పెరగడానికి కారణమవుతాయి. అయితే కొబ్బరి నూనెలో ఉండే ట్రై గ్లిజరైడ్స్ ఇతర కొవ్వుల కంటే ఆరోగ్యకరంగా ఉంటాయి. ఇక కొబ్బరి నూనెను తేనెతో కలిపి రోజుకు మూడు నాలుగు సార్లు తీసుకోవడం కూడా ప్రయోజనం ఇస్తుంది.

# తరచూ శుభ్రం చేయకూడని శరీరభాగాలివే!

ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉండాలి. అయితే శుభ్రత పేరుతో పొద్దుకు పది సార్లు స్నానం చేసేవారు ఉంటారు. ఇది ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు వైద్యనిపుణులు. మన శరీరంలో కొన్ని భాగాలను ఎక్కువగా శుభ్రం చేయకూడదని, వాటికి ఎక్కువగా శుభ్రం చేయడం వల్ల అనేక అనారోగ్యసమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుందని, ఆయా శరీరభాగాల సెన్సిటివిటీ పెరుగుతుందని చెబుతున్నారు. మరి ఎటువంటి శరీరభాగాలను ఎక్కువ శుభ్రం చేయకూడదనేది ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ముఖాన్ని పదేపదే కడుగుతున్నారా? చాలామంది ముఖం తెల్లగా ఉండాలని, నిగారింపును సొంతం చేసుకోవాలని పదేపదే ముఖాన్ని సబ్బుతో రుద్దుతూ కడుగుతూ ఉంటారు. ఇలా ముఖాన్ని పదేపదే శుభ్రం చేయడం మంచిది కాదు. రోజుకు రెండు సార్లు ముఖం కడుక్కుంటే సరిపోతుంది కానీ తరచూ ముఖాన్ని స్క్రబ్ చేయడం వల్ల ధర్మంలో ఉన్న సహజ నూనెలు తొలగిపోయి ముఖం అందవిహీనంగా తయారవుతుంది. కనుక ముఖాన్ని పదేపదే ఎక్కువసార్లు రుద్ది శుభ్రం చేయకండి.“ ఈ శరీర భాగాన్ని ఎక్కువ శుభ్రం చేస్తే జరిగేదిదే ఇక ముక్కు లోపలి భాగాన్ని కూడా మనం ఎక్కువసార్లు శుభ్రం చేయకూడదు. ముక్కు లోపలి భాగంలో గాలిని శుభ్రపరిచే తేమను అందించే ఒక పొర ఉంటుంది. దీనిని ఊరికే ఎక్కువసేపు నీళ్లతో శుభ్రం చేస్తే ఈ పొర దెబ్బతిని, శుభ్ర పరిచే ఫిల్టర్ దెబ్బ తింటుంది. దీనివల్ల గాలిలో ఉన్న దుమ్ము చూడు ఈజీగా లోపలికి వెళుతుంది. ఈ శరీర భాగం విషయంలో జాగ్రత్త ఇక ఎక్కువగా శుభ్రం చేయకూడని శరీర భాగాలలో జననేంద్రియాలు కూడా ఒకటి. ఇవి చాలా సున్నితంగా ఉంటాయి. ఎక్కువసేపు సబ్బుతో రుద్దుతూ, నీళ్లతో తరచూ శుభ్రం చేస్తే దానికి ఉండే పీహెచ్ స్థాయిలు దెబ్బతింటాయి. సాధారణంగా ఒకటి రెండుసార్లు జననేంద్రియాలను శుభ్రం చేసుకోవచ్చు. కానీ పదే పదే సబ్బు రుద్దుతూ జననేంద్రియాలను శుభ్రం చేయడం మంచిది కాదు.ఎక్కువ శుభ్రం చేయకూడని శరీర భాగాలివే చాలామంది పాదాల మధ్య భాగంలోనూ, కంటి చుట్టూ ఉన్న ప్రాంతాన్ని తరచూ శుభ్రం చేస్తూ ఉంటారు. ఇలా శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. కంటి చుట్టూ ఉన్న ప్రాంతాన్ని ఎక్కువసేపు నీటితో శుభ్రం చేస్తే ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది పాదాల మధ్య భాగం కూడా చాలా సున్నితంగా ఉంటుంది. దానిని కూడా ఎక్కువసేపు రుద్దుతూ శుభ్రం చేయకూడదు. ఎక్కువసేపు రుద్దితే మురికి పోతుందని అనుకుంటే అది పొరపాటు. శరీరంలోని భాగాలను వాటి సున్నితత్వాన్ని దృష్టిలో పెట్టుకుని మాత్రమే శుభ్రం చేసుకోవాలి.



# అందంతో పాటు ఆరోగ్యం కావాలంటే ఈ జ్యూస్ తాగండి!



సహజంగా ఆకుకూరల్లో లభించే పోషకాలు, మిటమిన్లు ఇతర ఏ కూరగాయల్లోనూ అంతగా లభించవు. ఆకు కూరలు తినడం ఆరోగ్యానికి మంచిది అని డాక్టర్లు చెబుతుంటారు..మరి అవే ఆకు కూరలను జ్యూస్ చేసుకొని తాగితే బోలెడు ప్రయోజనాలు కలుగుతాయి. ఆకుకూరలలో పాలకూరకు ఒక ముఖ్యమైన స్థానం ఉంది. పాలకూర పుష్కలంగా పోషకాలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తుంది. పాలకూర జ్యూస్ తో ఈ సమస్యలకు చెక్ పాలకూరను జ్యూస్ చేసుకొని తాగడం వలన మనకు పుష్కలంగా యాంటీ ఆక్సిడెంట్లు కావలసినన్ని లభిస్తాయి.. ఇవి రోగ నిరోధక శక్తిని పెంపొందించడానికి ఉపయోగపడతాయి ,చర్మం పొడిబారకుండా ,ముడతలు రాకుండా కాపాడతాయి. పాలకూరలో మిటమిన్ ఏ కంటి చూపు సమస్య ఉన్నవారికి, రే చీకటితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది . కాబట్టి పాలకూర జ్యూస్ తాగడం వలన ఈ సమస్యకు చెక్ పెట్టొచ్చు. పాలకూర జ్యూస్ తో హైబీపీ నియంత్రణ పుట్టిన పసి పిల్లలకు పాలిచ్చే తల్లులకు పాల ఉత్పత్తి పెరగడం కోసం పాలకూర జ్యూస్ తాగితే ప్రయోజనం ఉంటుంది. పాలకూర జ్యూస్ వలన పాల ఉత్పత్తి పెరుగుతుంది.. పాలకూర జ్యూస్ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందడమే కాకుండా రక్తపోటు సమస్యతో బాధపడేవారికి ఉపశమనం కలుగుతుంది. పాలకూరలో పొటాషియం, మెగ్నీషియం , ఐరన్ వంటి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి . ఇది హైపర్ టెన్షన్ ను తగ్గిస్తుంది గుండె ఆరోగ్యానికి పాలకూర జ్యూస్ మెదడు పనితీరుని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని అరికడుతుంది. కాలేయ వ్యాధులను దూరం చేస్తుంది. మలబద్ధక సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది.పాలకూర జ్యూస్ ను డైలీ కాకపోయిన్ వారంలో ఒకటి రెండు సార్లు తాగితే క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు ముందుగానే జాగ్రత్త పడొచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. పాలకూర జ్యూస్ తాగటం గుండె సంబంధిత వ్యాధుల నుండి విముక్తి కలిగిస్తుంది. పాలకూర జ్యూస్ తో అందం, ఆరోగ్యం పాలకూర జ్యూస్ తో చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. జుట్టుకు బలం చేకూరుతుంది. జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.త్వరగా వృద్ధాప్య ఛాయలు రాకుండా ఉంటాయి. పాలకూర జ్యూస్ మన చర్మం ముడతలు రాకుండా చేస్తుంది.అందం, ఆరోగ్యం రెండింటినీ ఇచ్చే పాలకూరను జ్యూస్ రూపంలోనూ, స్మూతీ రూపంలోనూ చేసుకుని తీసుకుంటే మంచిది.

# బియ్యం తింటున్నారా? ఇది తెలిస్తే అస్సలే తినరు!




చాలామందికి బియ్యం తినే అలవాటు ఉంటుంది. ఇంట్లో ఎన్ని తినే ఆహార పదార్థాలు ఉన్నప్పటికీ వారి మనసు బియ్యం మీదనే పోతూ ఉంటుంది. అటు ఇటు తిరుగుతూ కాసిన్ని బియ్యాన్ని నోట్లో వేసుకుని తింటూ ఉంటారు. కానీ ఇళ్లల్లో పెద్దవాళ్లు బియ్యం తినకూడదని పదేపదే చెబుతారు. అయితే ఈ విధంగా బియ్యాన్ని తినడం వల్ల ఏం జరుగుతుంది? బియ్యం తినే అలవాటు ఈ లోపంతోనే ఎందుకు మన పెద్దవాళ్లు బియ్యం తినకూడదని పదే పదే చెబుతారు? అసలు వద్దన్నా వాళ్ళు బియ్యం ఎందుకు తింటారు? అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. చాలామందిలో ఎవరు వద్దన్నా సరే బియ్యం తిని అలవాటు ఉంటుంది. పోషకాహార లోపం వల్లే ఈ సమస్య ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఐరన్ డెఫిషియన్సీ వల్ల, విటమిన్ బి12 శరీరంలో తక్కువగా ఉండడం వల్ల బియ్యాన్ని తినాలని చాలామంది ఫీల్ అవుతూ ఉంటారు “మజ్జిగన్నంలో పచ్చి ఉల్లిపాయ తింటున్నారా? ఇది తెలుసుకోండి” బియ్యాన్ని నేరుగా తింటే జరిగేదిదే బియ్యంలో మన శరీరానికి కావలసిన విటమిన్లు, ఖనిజాలు, క్యాల్షియం, ఫైబర్, ఐరన్, థియామిన్, రిబో ఫ్లేవిన్ తో సహా ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. అయితే బియ్యాన్ని పచ్చిగా తింటే మాత్రం అది ఏమాత్రం మనకు ఆరోగ్యాన్ని ఇవ్వదు. వండుకోకుండా బియ్యాన్ని నేరుగా తింటే ఎన్నో వ్యాధుల బారిన పడాల్సి వస్తుంది. వండుకోకుండా బియ్యాన్ని తినడం వల్ల జీర్ణ సమస్య వస్తుంది. బియ్యం తినే వారిలో ఈ అనారోగ్య సమస్యలు కడుపునొప్పితో బాధపడాల్సి వస్తుంది. బియ్యాన్ని నేరుగా తినడం వల్ల శారీరకంగా అలసట, బలహీనత వంటి సమస్యలు వస్తాయి. బియ్యం లో లెక్టిన్ అనే మూలకం ఎక్కువ మొత్తంలో ఉండడం వల్ల ఇది కడుపు ఉబ్బరాన్ని, మలబద్ధకాన్ని, కడుపునొప్పి వంటి సమస్యలను కలిగిస్తుంది. బియ్యం ప్రేగు కదలికలలో ఇబ్బందిని కలిగిస్తుంది. బియ్యాన్ని నేరుగా తినడం వల్ల మూత్రపిండాల సమస్యలు వస్తాయి. ఉనీజూజీశ్రీ ఎజీతీఎజీ: రామ్ గోపాల్ వర్మకు మూడు నెలల జైలు శిక్ష..! 5 5 నీరసం, రక్త హీనత సమస్యలతో ఇబ్బంది బియ్యం సులభంగా జీర్ణం కాదు కాబట్టి వీటిని తింటే వాంతులు, విరోచనాలు అయ్యే అవకాశం కూడా ఉంది..ఇక వీరు బియ్యం తినడం వల్ల రక్తంలోని తెల్ల రక్త కణాలు చనిపోతాయి. ముఖం పాలిపోతుంది. ఎప్పుడూ నీరసంగా డల్ గా తయారవుతారు. బియ్యం తినేవారిలో ఉత్సాహం లోపిస్తుంది. రక్తహీనత సమస్య వస్తుంది.

# రాత్రిపూట భోజనం చేయకుండా టిఫిన్ తింటున్నారా? ఇది తెలుసుకోండి!

ప్రస్తుత రోజుల్లో భోజనం చేయడాన్ని చాలామంది తగ్గించే స్తున్నారు. బిర్యానీలు అందుబా టులోకి వచ్చిన తర్వాత సమయవే ళలు లేకుండా ఎప్పుడు పడితే అప్పుడు బిర్యానీలు.. అందులోను మాంసాహార బిర్యానీలు లాంగించేసి అనారోగ్యాలకు గురవుతున్నారు. కొంతమంది సమయం లేదని, మరికొందరు డైటింగ్ అంటూ రాత్రిపూట భోజనం మానేసి టిఫిన్ తింటుంటారు. ఆరోగ్య పరంగా ఇది చాలా క్లిష్టమైన విషయం. దీనివల్ల ప్రయోజనాలేమిటి? నష్టాలేమిటి? అనే విషయాలను తెలుసుకుందాం. భోజనం మానేయడంవల్ల కలిగే లాభాలు బరువు తగ్గడానికి సహాయపడుతుంది... రాత్రిపూట తినే ఆహారం సాధారణంగా జీర్ణం కాకుండా కొవ్వుగా మారిపోతుంది. అందుకే రాత్రి భోజనం మానేయడం వల్ల కొంతమేర బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మెరుగైన నిద్ర... రాత్రి భోజనం చేయకుండా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థ పనిభారం తగ్గుతుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది...“ప్రతిరోజు సబ్బుతోనే స్నానం చేస్తున్నారా?... ఇది తెలుసుకోండి!” రాత్రిపూట భోజనం మానేయడం వల్ల కలిగే నష్టాలు శక్తి లేకపోవడం... రోజంతా పనిచేసిన తర్వాత శరీరానికి శక్తి అవసరం. రాత్రి భోజనం మానేస్తే శరీరానికి కావాల్సిన శక్తి లభించదు.



దీంతో మరుసటి రోజు ఉదయం నీరసంగా అనిపించవచ్చు. జీర్ణ సమస్యలు... రాత్రిపూట భోజనం మానేస్తే అజీర్తి, ఆమ్లం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. పోషకాల లోపం... రాత్రి భోజనంలో అవసరమైన పోషకాలు లభించకపోతే శరీరానికి పోషకాల లోపం ఏర్పడుతుంది. రాత్రిపూట తేలికపాటి టిఫిన్ తీసుకోవడం మంచిది. ఏమేం తినాలి.. ఏమేం తినకూడదంటే ఒక గ్లాస్ పాలు తాగాలి. గుడ్డు తింటే మంచిది. మొక్కజొన్న, ఫ్రూట్ సలాడ్, మొక్కజొన్న రొట్టె లాంటివి తినొచ్చు. కారంగా ఉన్న ఆహారం, ఎక్కువగా నూనె వాడిన ఆహారం, మసాలా ఆహారం, చక్కెర అధికంగా ఉన్న ఆహారం తీసుకోకూడదు. రాత్రి 7.00 గంటల తర్వాత తినడం మంచిది కాదు. తక్కువ పరిమాణంలో తినడంతోపాటు త్వరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినాలి. రాత్రిపూట భోజనం చేయడం లేదా మానేయడం అనేది వ్యక్తిగత నిర్ణయం.




# ఫైనల్‌గా పాన్ ఇండియా స్టార్ వచ్చేస్తున్నాడు!




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ పాన్ ఇండియా మూవీస్ చేస్తూ క్షణం తీరికలేకుండా గడిపేస్తున్నారు. ఒక్కో సినిమాకు ఒక్కో డేట్స్‌ని అడ్జెస్ట్ చేస్తూ మునుపెన్నడూ లేని విధంగా బ్యాక్ టు బ్యాక్ సినిమాలని సెట్స్‌పైకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజి విశ్వప్రసాద్ ఈ మూవీని భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు టచ్ చేయని జానర్‌లో తొలిసారి ప్రభాస్ తన పంథాకు పూర్తి భిన్నంగా చేస్తున్న మూవీ ఇది. కామెడీ హారర్ థ్రిల్లర్లని తెరకెక్కించడంతో దిట్టగా నిలిచిన మారుతి ఈ మూవీని కూడా హారర్ కామెడీగా రూపొందిస్తున్నారు. దర్శకుడిగా తన కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్న ఈ మూవీపై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో, ట్రేడ్ వర్గాల్లోనూ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఆ అంచనాలకు తగ్గట్టే సినిమా ఓ రేంజ్‌లో ఉంటుందని తెలుస్తోంది. కామెడీ హీరర్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీలో ప్రభాస్ రెండు విభిన్నమైన క్యారెక్టర్లలో కనిపించబోతున్నారు. ఇక ఇందులో బాలీవుడ్ స్టార్ సంజయ్ దత్ కూడా కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో తను ప్రభాస్‌కు తండ్రిగా కనిపిస్తాడా? లేక తాతగా కనిపించబోతున్నాడా అన్నది ప్రస్తుతానికి సస్పెన్స్. అయితే ఆ మధ్య విడుదల చేసిన టీర్‌లో ప్రభాస్ ఓల్డ్ లుక్‌ని పరిచయం చేయడం తెలిసిందే. ఈ వీడియోని బట్టి సినిమాలో ప్రభాస్ ఓల్డ్ గెటప్‌లో ఘోస్ట్‌గా కనిపిస్తారని క్లారిటీ వచ్చేసింది. కీలక ఘట్టాల షూటింగ్ పూర్తి చేసుకున్నా కానీ ప్రభాస్, సంజయ్‌దత్‌లకు సంబంధించిన కీలక సన్నివేశాలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయట. మసూద్ ను పట్టుకున్న టాలీవుడ్ టాప్ డైరెక్టర్ దీనికి సంబంధించిన షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. సంజయ్ దత్ ప్రస్తుతం సిటీలో ఉన్నాడు. ఆయనకు సంబంధించిన షూటింగ్‌లో ప్రస్తుతం పాల్గొంటున్నాడు. ఈ షెడ్యూల్‌లో ప్రభాస్ కూడా త్వరలో పాల్గొనబోతున్నాడట. కొన్ని రోజులుగా వెకేషన్ కోసం ఇటలీ వెళ్లిన ప్రభాస్ ఈ మూవీ షూటింగ్ కోసం తిరిగి ఇండియా వస్తున్నాడని, వచ్చిన వెంటనే షూటింగ్‌లో పాల్గొంటాడని తెలిసింది. ఈ షూటింగ్‌లో పాల్గొంటూనే ప్రభాస్ తనకు సంబంధించిన డబ్బింగ్‌ను కూడా పూర్తి చేయబోతున్నాడట. ఆ తరువాతే టీజర్‌ని టీమ్ రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టుగా

# నిర్మాత నాని నెక్స్ట్ గురి ఎవరు..?



: సక్సెస్ హీరోగానే కాదు సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ గా కూడా నాని తన మార్క్ ఏంటన్నది చూపిస్తున్నాడు. నాని సినిమా అంటే అది తను నటించిన సినిమానే అయినా లేదా నిర్మాతగా చేసిన సినిమా అయినా పక్కా కంటెంట్ ఉంటుందని ఫిక్స్ అయ్యారు. అందుకే అతని సినిమాలకు మంచి ఫలితాలు వస్తున్నాయి. అ! సినిమాతో మొదలైన నాని ప్రొడక్షన్ హిట్ 3 తో కూడా హిట్ మేనియా కొనసాగించారు. ఐతే ఈమధ్యనే నాని నుంచి కోర్ట్ సినిమా వచ్చింది. రామ్ జగదీష్ డైరెక్షన్ లో తెరకెక్కుతున్న కోర్ట్ సినిమా సూపర్ సక్సెస్ అందుకుంది. ఈ సినిమా విషయంలో నాని మొదటి నుంచి పర్ఫెక్ట్ ప్లానింగ్ తో వచ్చాడు. కోర్ట్ సినిమా తర్వాత నాని నెక్స్ట్ సినిమా ఏమవుతుందా అన్న చర్చ మొదలైంది. అంతేకాదు నాని నిర్మాణంలో సినిమా చేయాలని దర్శకులు కూడా ఆసక్తి చూపిస్తున్నారు. నాని చేతిలో పడితే డైరెక్టర్ గా ఫేట్ మారినట్టే అని ఫిక్స్ అయ్యారు. నాని నిర్మాతగా వాల్ పోస్టర్ ప్రొడక్షన్ బ్యానర్ లో నెక్స్ట్ సినిమా ఏం అవుతుంది అన్నది తెలియాల్సి ఉంది. ఐతే నాని ఏ సినిమాతో వచ్చినా సరే తప్పకుండా ఆడియన్స్ ని ఎంగేజ్ చేసే సినిమాతోనే వస్తారని ఫిక్స్ అయ్యారు. ఐతే నాని తన వాల్ పోస్టర్ సినిమాస్ మాత్రమే కాకుండా యునానిమస్ అంటూ మరో బ్యానర్ మొదలు పెట్టాడు. నాని తో పాటు స్టార్స్ తో చేసే సినిమాలకు యునానిమస్ బ్యానర్లో సినిమాలు చేయాలని ఫిక్స్ అవ్వగా.. వాల్ పోస్టర్ బ్యానర్ లో మాత్రం కంటెంట్ బేస్డ్ సినిమాలు చేయాలని చూస్తున్నాడు. ఏ ముహూర్తంలో నాని నిర్మాతగా మారాలని అనిపించిందో కానీ కంటెంట్ ఉన్న సినిమాలతో నాని నిర్మాతగా తన బ్రాండ్ వాల్యూని కొనసాగిస్తున్నాడు. తప్పకుండా నాని బ్యానర్ నుంచి గొప్ప సినిమాలు వస్తాయని చెప్పొచ్చు. కోర్ట్ తరహా రియల్ కంటెంట్ సినిమాలను నాని ఎంకరేజ్ చేయాలని చూస్తున్నాడు. మరి నాని ప్రొడక్షన్ లో నెక్స్ట్ సినిమా ఏం వస్తుందో చూడాలి. నాని యునానిమస్ ప్రొడక్షన్ లో మొదటిగా మెగాస్టార్ చిరంజీవి శ్రీకాంత్ ఓదెల కాంబో సినిమా లాక్ చేసిన విషయం తెలిసిందే. ప్యారడైజ్ సినిమా తర్వాత శ్రీకాంత్ ఓదెల చిరంజీవి సినిమా చేయనున్నాడు. ఆ సినిమాకు సంబంధించిన అప్డేట్స్ త్వరలో బయటకు రానున్నాయి.

# బాలీవుడ్ లో కళావతికి మరో బంపర్ ఆఫర్!



కీర్తి సురేష్ అలియాస్ కళావతి 'బేబీజాన్' తో బాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో వరుణ్ ధావన్ కి జోడీగా నటించింది. భారీ యాక్షన్ థ్రిల్లర్ గా రిలీజ్ అయిన చిత్రం మాత్రం ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో కళావతికి ఆరంభంలో చేదు అనుభవం తప్పలేదు. అయినా కీర్తికి కొత్త ఛాన్సులకేమి కొదవలేదన్నట్లు బ్యాక్ టూ బ్యాక్ ఛాన్సులందుకుంటుందనే ప్రచారం బాలీవుడ్ మీడియాలో పీక్స్ లో జరుగుతోంది. ఇప్పటికే కొన్ని ప్రాజెక్ట్ లకు సంబంధించి అగ్రిమెంట్ జరిగినట్లు వార్తలొస్తున్నాయి. ఆ సినిమాలేంటి? అన్నది బయటకు రాలేదు కానీ తాజాగా రాజ్ కుమార్ రావుకి జోడీగా మరో చిత్రంలో ఎంపికైనట్లు తెలుస్తోంది. విద్యా వ్యవస్థ నేపథ్యంలో రాజ్ కుమార్ రావు హీరోగా ఓ సినిమాకు సన్నాహాలు జరుగు తున్నాయి. ఈ చిత్రాన్ని ఆయనే సొంత బ్యానర్లో నిర్మిస్తున్నారు. 'సెక్టార్ 36' ఫేం ఆదిత్యా నింబాల్కర్ తెరకెక్కిస్తున్నారు. ఇందులో హీరోయిన్ గా కీర్తి సురేష్ ఎంపికైంది. విద్యావ్యవస్థలో కుంభకోణాన్ని బయట పెట్టే పాత్రలో కీర్తి కనిపించనుంది. జూన్ లోనే చిత్రీకరణకు రంగం సిద్ధమవుతోంది. ఇదే నెలలో కీర్తి సీక్రెట్ గా ఉంచిన మరో ప్రాజెక్ట్ కూడా లాంచ్ అవుతుందని సమాచారం. మొత్తానికి అమ్మడికి తొలి సినిమాతో వైఫల్యం ఎదురైనా అవకాశాల పరంగా జోరందుకుంటుంది. ఇదే తరహాలో శ్రీలీల కూడా వరుస ఛాన్సులందుకుంటుంది. తొలి సినిమా రిలీజ్ కు ముందే రెండు..మూడు ప్రాజెక్ట్ లు రెడీగా చేతిలో పెట్టుకుంది. బాలీవుడ్ మేకర్స్ కూడా ఈ మధ్య కాలంలో సౌత్ భామలకు పెద్ద పీట వేస్తున్నారు. ట్యాలెంటెడ్ బ్యూటీలకు అవకాశాలు కల్పించడానికి ముందుకొస్తున్నారు. మునుపటి పరిస్థితికి పూర్తి భిన్నమైన సన్నివేశం బాలీవుడ్ మార్కెట్ లో కనిపిస్తోందిప్పుడు.








# తెలుగులో అక్షయ్ కుమార్ లేటెస్ట్ హిట్



: బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ నటించిన లేటెస్ట్ హిస్టారికల్ కోర్ట్‌రూమ్ డ్రామా 'కేసరి చాప్టర్ 2: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ జలియన్‌వాలా బాగ్' తెలుగులో రిలీజ్‌కు సిద్ధమవుతోంది. బ్రిటిష్ కాలనీ దురాగతాలను ఎదిరించిన న్యాయవాది సి. శంకరన్ నాయర్ ధైర్యసాహసాల ఆధారంగా ఈ సినిమాను రూపొందించారు. ఈ సినిమా హిందీలో ఏప్రిల్ 18 విడుదలై బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ. 100 కోట్ల వసూళ్లతో దూసుకెళ్తోంది. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు ఈ నెల 23న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. జలియన్‌వాలా బాగ్ మారణకాండ నేపథ్యంలో రూపొందిన ఈ 'కేసరి 2' సినిమా ధర్మ ప్రొడక్షన్స్, లియో మీడియా కలెక్టివ్, కేప్ ఆఫ్ గుడ్ ఫిల్మ్స్ బ్యానర్‌లపై నిర్మితమైంది. ఇక తెలుగు రిలీజ్‌ను సురేష్ ప్రొడక్షన్స్ భారీగా ప్లాన్ చేస్తోంది. కరణ్ సింగ్ త్యాగి డైరెక్షన్‌లో రూపొందిన ఈ సినిమా, హిందీలో విడుదలైన తర్వాత జాతీయ స్థాయిలో మంచి ఆదరణ పొందింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా ఈ సినిమా బజ్ పెరుగుతోంది, దీంతో ఇక్కడ కూడా భారీ విజయం సాధించే అవకాశం ఉందని అంటున్నారు.. ఈ సినిమా నాన్ థియేట్రికల్ రైట్స్ ద్వారా టేబుల్ ప్రాఫిట్ సాధించింది, అయితే థియేటర్లలో కూడా ఆడియన్స్‌ను ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో 'కేసరి 2' తెలుగు విడుదల కూడా అభిమానులను ఆకర్షించే అవకాశం ఉంది. అక్షయ్ కుమార్‌తో పాటు ఆర్. మాధవన్, అనన్యా పాండే కీలక పాత్రల్లో నటించారు, వీరి నటన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సినిమా కథ 1919 జలియన్‌వాలా బాగ్ మారణకాండ చుట్టూ తిరుగుతుంది. బ్రిటిష్ సైన్యం అమాయక ప్రజలపై కాల్పులు జరపడంతో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దారుణ సంఘటనను ఎదిరించి, న్యాయం కోసం పోరాడిన న్యాయవాది సి. శంకరన్ నాయర్ పాత్రలో అక్షయ్ కుమార్ నటించాడు. ఈ సినిమా రఘు పాలత్, పుష్ప పాలత్ రాసిన 'ది కేస్ దట్ షుక్ ది ఎంపైర్' పుస్తకం ఆధారంగా రూపొందింది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**